


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

నిజానికి రాయల్ స్వరం — ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNALISM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 138 | గురువారం 22 - 1 - 2026 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 138 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 22 THURSDAY January 2026 PAGES : 8 Rs :2-00

## ఇంటిగ్రేటెడ్ ఆక్వా పార్కు నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలి



రాయల్ జర్నలిజం (నిజాంపట్నం), జనవరి 21: ఇంటిగ్రేటెడ్ ఆక్వా పార్కు నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. ఆక్వా పార్కు, గ్రామీణ వైద్యశాలలు, పాఠశాలలు, వసతి గృహాల నిర్మాణ పనులపై సంబంధితశాఖల అధికారులతో బుధవారం స్థానిక కలెక్టరేట్ లో ఆయన సమావేశం నిర్వహించారు. నిజాంపట్నంలో ఇంటిగ్రేటెడ్ ఆక్వా పార్కు నిర్మాణం, ఫిషింగ్ హార్బర్ పనులు వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ చెప్పారు. మత్స్యకారుల కోసం రూ.2.64 కోట్లతో నిర్మిస్తున్న ఫెసిలిటీ సెంటర్ పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. గ్రామీణ వైద్యశాలల నిర్మాణాలకు ఏపీఎంఐడిసి ఇంజినీరింగ్ అధికారులు వేగంగా అంచనాలు రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కింద జిల్లాకు 173 వైద్యశాలలు మంజూరు కాగా, 38 కి స్థలాలు వారంలో కేటాయింపులు జరగాలన్నారు. పది రోజుల్లో అంచనాలు రూపొందించి, నెల రోజుల్లో పనులు మొదలు పెట్టాలన్నారు. ఆరోగ్య అభియాన్ పథకం కింద చేపట్టిన వైద్యశాలల అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. వైద్య విధాన పరిషత్ కింద రూ.37.84 లక్షలతో భవన నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. ఆయుష్ శాఖ కింద మంజూరైన రూ.60 లక్షలను సంబంధిత వైద్యశాలల భవనాల నిర్మాణం పూర్తి చేయాలన్నారు. చీరాలలో క్రిటికల్ కేర్ యూనిట్ భవనాన్ని వేగంగా పూర్తి చేయాలన్నారు. ఆర్టిజం, భవిత సెంటర్ల నిర్మాణం చేపట్టాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కిచెన్ గార్డెన్, వర్షపు నీటి ఇంకుడు గుంతలు, క్రీడా మైదానాలు అభివృద్ధి చేయాలన్నారు. ఎస్సీ సంక్షేమ వసతి గృహాల మరమ్మతులకు మంజూరైన రూ.2.86 కోట్ల నిధులతో పనులు వేగంగా ప్రారంభించాలన్నారు. టెండర్ల ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలన్నారు. వసతి గృహ భవనం చుట్టూ ఎలుకలు నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో మత్స్య శాఖ జెడి గాలి దేముడు, డీఈవో శ్రీనివాస్ రావు, వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ విజయమ్మ, డి సి హెచ్ ఎస్ కోఆర్డినేటర్ పద్మావతి, పి ఆర్ ఈ ఈ రాజన్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఒంగోలు జాతి ఎద్దులే ఆంధ్రప్రదేశ గర్వకారణం



రాయల్ జర్నలిజం (పర్చూరు), జనవరి 21: ఆంధ్రప్రదేశ్?కు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తీసుకొచ్చిన ఒంగోలు జాతి ఎద్దులు మన రాష్ట్రానికి గర్వకారణమని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. బుధవారం చిలకలూరిపేట పట్టణంలోని గోల్కొండ గార్డెన్స్?లో ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయస్థాయి ఎడ్ల బల ప్రదర్శన పోటీల 4వ రోజు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ఏలూరి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రెజిల్ దేశ ఆర్థిక పరిస్థితిని పూర్తిగా మార్చేసిన పశుజాతి మన ఒంగోలు జాతి ఎద్దులేనని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా పేరు పొందిన ఈ జాతిని సంరక్షించుకోవడం మన అందరి బాధ్యత అని అన్నారు. ఇటువంటి పోటీలు రైతుల్లో ఉత్సాహాన్ని పెంచడమే కాకుండా, దేశీ పశుసంపద విలువను సమాజానికి తెలియజేస్తాయని చెప్పారు. తొలుత ఎమ్మెల్యే ఏలూరికి చిలకలూరిపేట ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు, కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా సంక్రాంతి పండుగ ముగిసినప్పటికీ చిలకలూరిపేటలో పండుగ వాతావరణం కొనసాగుతుండటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. పత్తిపాటి పుల్లారావు చేపట్టే ప్రతి కార్యక్రమం ప్రత్యేకతతో, విలక్షణంగా ఉంటుందన్నారు. జాతీయస్థాయిలో ఎడ్ల బల ప్రదర్శన పోటీల నిర్వహణ ప్రశంసనీయమని పేర్కొన్నారు. మాజీ వ్యవసాయ శాఖ మంత్రిగా పత్తిపాటి పుల్లారావు రాష్ట్రంలో ఎన్నో వ్యవసాయాభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. వ్యవసాయం పట్ల ఆయనకున్న మక్కువకు నిదర్శనమే ఈ ఎడ్ల బల ప్రదర్శన పోటీలు అన్నారు. సాధారణంగా ఇలాంటి కార్యక్రమాలు ఎన్నికల ముందు మాత్రమే నిర్వహిస్తారని, అయితే ఎన్నికల సమయం కాకపోయినా ఎన్నో ఏళ్లుగా నిరంతరంగా ఈ పోటీలను నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ఈ పోటీల ద్వారా ఈ ప్రాంత రైతాంగానికి మంచి సందేశం అందుతోందని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. కేవలం తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దక్షిణ భారతదేశం అంతటా గుర్తింపు పొందే స్థాయిలో ఈ పోటీలు నిర్వహించడం గర్వకారణమన్నారు. వేలాది మంది రైతులను ఉత్సాహపరుస్తూ ఆనందాన్ని పంచుతున్న ఈ కార్యక్రమాన్ని రాష్ట్రం గర్వపడేలా నిర్వహిస్తున్నందుకు చిలకలూరిపేట శాసనసభ్యులు పత్తిపాటి పుల్లారావుకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఎడ్ల బల ప్రదర్శన పోటీలను రాష్ట్ర ప్రభుత్వం స్టేట్ ఈవెంట్ గా నిర్వహించేలా ముఖ్యమంత్రి చంద్రబాబుతో మాట్లాడాలని సూచించారు. అనంతరం ఎడ్ల బల ప్రదర్శన పోటీల్లో విజయం సాధించిన ఎడ్ల యజమానులకు ఎమ్మెల్యే ఏలూరి చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావును వెంకటేశ్వర స్వామి శాలువతో ఘనంగా సత్కరించి, మెమెంటో అందజేశారు. ఎమ్మెల్యే ఏలూరి తోపాటు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పాల్గొన్నారు. కమిటీ ప్రజాప్రతినిధులు తేళ్ల సుబ్బారావు, తుబాటి శ్రీహరి, వెంకటేశ్వర్లు,రైతులు, ఎడ్ల యజమానులు, వివిధ జిల్లాల నుంచి వచ్చిన పోటీదారులు, పెద్ద సంఖ్యలో ప్రేక్షకులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ పరిణామాల ఎఫెక్ట్... బిట్‌కాయిన్ ఎదురీత!

అమరావతి: ప్రపంచంలోనే అతిపెద్ద క్రిప్టోకరెన్సీ అయిన బిట్‌కాయిన్ ధర బుధవారం మందకొడిగా కదులుతోంది. కీలకమైన 90,000 డాలర్ల మార్కును దాటడంలో విఫలమైంది. అమెరికాలో ద్రవ్యోల్బణ ఆందోళనలు, స్పాట్ బిట్‌కాయిన్ ఈటీఎఫ్‌ల నుంచి నిధులు బయటకు వెళ్లడం వంటి కారణాలతో మార్కెట్ సెంటిమెంట్?పై ఒత్తిడి నెలకొంది.ప్రస్తుతం బిట్?కాయిన్ ధర సుమారు 88,900 డాలర్ల (దాదాపు రూ. 81.5 లక్షలు) వద్ద ట్రేడ్ అవుతోంది. గత కొన్ని రోజులుగా 88,000 డాలర్ల నుంచి 92,000 డాలర్ల మధ్యలోనే కదలాడుతోంది. ముఖ్యంగా, అమెరికన్ స్పాట్ బిట్‌కాయిన్ ఈటీఎఫ్‌ల నుంచి నిధులు నికరంగా బయటకు వెళుతుండటంతో, సంస్థాగత పెట్టుబడిదారులు కొత్త పెట్టుబడుల విషయంలో వేచి చూసే ధోరణి అవలంబిస్తున్నారు.అయితే, మార్కెట్ విశ్లేషకులు దీనిని పతనంగా కాకుండా 'కన్సాలిడేషన్ ఫేజ్' (స్థిరీకరణ దశ)గా అభివర్ణిస్తున్నారు. అమ్మకాల ఒత్తిడి తగ్గుముఖం పడుతోందని, కొత్తగా కొనుగోళ్లు పుంజుకుంటున్నాయని ముద్రెక్స్ విశ్లేషకుడు అక్షత్ సిద్ధాంత్ తెలిపారు. "బిట్?కాయిన్?కు 88,000 డాలర్ల జోన్ బలమైన మద్దతుగా ఉంది. 91,800 డాలర్ల స్థాయిని తిరిగి అందుకుంటేనే మార్కెట్ పైకి కదిలే అవకాశం ఉంది" అని ఆయన వివరించారు.

## అసెంబ్లీకి రాని ఎమ్మెల్యేలకు... నో పే!: అయ్యన్నపాత్రుడు



అమరావతి: వైసీపీ ఎమ్మెల్యేలను పరోక్షంగా ప్రస్తావిస్తూ ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీకి హాజరు కాని ఎమ్మెల్యేలకు 'నో వర్క్.. నో పే' విధానం అమలు చేయాల్సిందే అని ఆయన స్పష్టం చేశారు. అసెంబ్లీకి రాకుండా జీతాలు ఎలా తీసుకుంటారని ప్రశ్నించారు. ఉత్తరప్రదేశ్?లో నిర్వహించిన స్పీకర్ల మహాసభలో పాల్గొన్న సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రజల పట్ల శాసన వ్యవస్థకు ఉన్న జవాబుదారీతనం అంశంపై అయ్యన్నపాత్రుడు కీలక ప్రసంగం చేశారు. ఎమ్మెల్యేలు ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులని, అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావడం వారి ప్రాథమిక బాధ్యత అని స్పీకర్ గుర్తు చేశారు. ప్రజలు నమ్మకంతో ఎన్నుకుని పంపిన ప్రతినిధులు సభకు రాకుండా జీతాలు తీసుకోవడం సరికాదని స్పష్టంగా చెప్పారు. శాసనసభ కార్యకలాపాల్లో పాల్గొన్నప్పుడే ప్రజల సమస్యలు చర్చకు వస్తాయని అన్నారు. ఈ అంశంపై లోక్?సభ స్పీకర్?తో పాటు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల అసెంబ్లీ స్పీకర్లు ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని అయ్యన్నపాత్రుడు కోరారు. శాసనసభ వ్యవస్థను మరింత బాధ్యతాయుతంగా మార్చాలంటే ఇలాంటి సంస్కరణలు తప్పనిసరిగా అవసరమని అభిప్రాయపడ్డారు.ఎమ్మెల్యేల హాజరు తప్పనిసరిగా ఉండేలా 'నో వర్క్.. నో పే' విధానం అమలైతే, శాసనసభ పనితీరు మెరుగుపడుతుందని, ప్రజల విశ్వాసం మరింత బలపడుతుందని స్పీకర్ పేర్కొన్నారు. ఈ ప్రతిపా దనపై దేశవ్యాప్తంగా విస్తృత చర్చ జరగాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.

## మద్యం కేసులో ఆ ముగ్గురి అరెస్ట్, బెయిల్ పై సుప్రీం కీలక ఆదేశాలు..!



అమరావతి: మద్యం కేసులో ముగ్గురు నిందితుల బెయిల్ పిటీషన్ పై సుప్రీంలో విచారణ జరిగింది. సుప్రీం కీలక సూచనలు చేసింది. నిందితులు దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేస్తూ, రెగ్యులర్ బెయిల్ కోసం ట్రయల్ కోర్టును ఆశ్రయించాలని స్పష్టం చేసింది. అదే సమయంలో అరెస్ట్ నుంచి మధ్యంతర రక్షణ మరో నెల రోజుల పాటు కొనసాగిస్తూ రిలీఫ్ ఇచ్చింది. గతంలో వీరి విషయంలో హై కోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు సమర్థించింది.ఏపీ లిక్కర్ కేసులో డిఫాల్ట్ బెయిల్ పైన కృష్ణమోహన్ రెడ్డి, ధనుంజయ రెడ్డి, బాలాజీ గోవిందప్ప బయటకు వచ్చారు. అయితే, ట్రయల్ కోర్టు మంజూరు చేసిన డీఫాల్ట్ బెయిల్‌ను రద్దుచేస్తూ.. హైకోర్టు గతంలో తీర్పు ఇచ్చింది. దీని పైన ఈ ముగ్గురూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. కాగా, ఈ కేసు నేడు సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ముందుకు విచారణకు వచ్చింది. హైకోర్టు ఇచ్చిన తీర్పులో తాము జోక్యం చేసుకోలేమని ఈ మేరకు ధర్మాసనం స్పష్టం చేసింది. నిందితులు తమకు బెయిల్ కావాలంటే సంబంధిత ట్రయల్ కోర్టులోనే రెగ్యులర్ బెయిల్ పిటిషన్ వేసుకోవాలని ఆదేశించింది. కాగా.. ఈ కేసులో నిందితులకు తక్షణమే అరెస్ట్ ముప్పు లేకుండా కొంత ఉపశమనం కలిగిస్తూ సుప్రీం కోర్టు స్పష్టత ఇచ్చింది. గతంలో (నవంబర్ 26న) సుప్రీంకోర్టు ఇచ్చిన మధ్యంతర రక్షణ ఉత్తర్వులు ప్రస్తుతం కొనసాగుతాయని తెలిపింది.అదే సమయంలో ఒకవేళ ట్రయల్ కోర్టులో బెయిల్ రాకపోతే.. తిరిగి హైకోర్టును ఆశ్రయించేందుకు వీలుగా నిందితులకు నాలుగు వారాల పాటు మధ్యంతర రక్షణ కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీని ద్వారా ఈ ముగ్గురికి నెల రోజుల పాటు వారికి అరెస్ట్ నుంచి రక్షణ కొనసాగనుంది. లిక్కర్ కేసులో దర్యాప్తు సంస్థలు నిర్దేశిత సమయంలో ఛార్జ్ షీటు దాఖలు చేయకపోవటంతో విచారణ కోర్టు ఈ ముగ్గురికి గతంలో డీఫాల్ట్ బెయిల్ మంజూరు చేసింది. దీనిపై ఏపీ ప్రభుత్వం(సిట్) హైకోర్టును ఆశ్రయించింది. ఈ కేసును విచారణ చేసిన హైకోర్టు ఆ డీఫాల్ట్ బెయిల్‌ను రద్దు చేసింది. దీని పైన ఆ ముగ్గురు సుప్రీంను ఆశ్రయించగా.. ఇప్పుడు ఈ ఆదేశాలు జారీ అయ్యాయి.

## ఉదయనిధి స్టాలిన్‌ను తప్పుపట్టిన మద్రాస్ హైకోర్టు



న్యూఢిల్లీ : సనాతన ధర్మంపై తమిళ నాడు డిప్యూటీ సీఎం ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యలను మద్రాస్ హైకోర్టు తీవ్రంగా తప్పుపట్టింది. సనాతన ధర్మంపై సోషల్ మీడియాలో ఉదయనిధి చేసిన పోస్టును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై విచారణ జరిపిన ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది.ఉదయనిధి ఉపయోగించిన భాష జాతి విధ్వంసాన్ని సూచించేలా ఉందని, ఇది సాధారణ వ్యాఖ్య కాదని కోర్టు అభిప్రాయప డింది. ఈ వ్యాఖ్యలు ద్వేషపూరిత ప్రసంగానికి సమానమని స్పష్టం చేసింది. సనాతన ధర్మాన్ని ఒక మతంగా పరిగణిస్తే, ఆ మతాన్ని అనుసరించే వారు ఉండకూడదని చెప్పడం మతహత్యకు పిలుపునిచ్చినట్లే అవుతుందని ధర్మాసనం వ్యాఖ్యానించింది. అంటే అది కేవలం అభిప్రాయం కాదని, మతాన్ని, సంస్కృతిని నాశనం చేసే పిలుపుగా మారుతుందని కోర్టు పేర్కొంది. సోషల్ మీడియాలో వాడిన పదాలు స్పష్టంగా జాతి నిర్మూలన, సాంస్కృతిక విధ్వంసాన్ని సూచిస్తున్నాయని కోర్టు అభిప్రాయపడింది.ఉదయనిధి వ్యాఖ్యలను విమర్శించినందుకు బీజేపీ నేత అమిత్ మాలవీయపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను మద్రాస్ హైకోర్టు కొట్టివేసింది. మంత్రి వ్యాఖ్యలకు ప్రతిస్పందించడం తప్పు కాదని కోర్టు స్పష్టం చేసింది. ఆయనపై ఎఫ్ఐఆర్ నమోదు చేయడం చట్టాన్ని దుర్వినియోగం చేయడమే అవుతుందని ధర్మాసనం వ్యాఖ్యానించింది.

## దమ్ముంటే చర్చకు రా.. ఏబీ వెంకటేశ్వరరావుకు జనసేన నేత బొలిశెట్టి సవాల్!

అమరావతి: అమరావతి రాజధాని అంశం మరోసారి రాజకీయ వేడిని రాజేస్తోంది. రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు, జనసేన నేత బొలిశెట్టి సత్యనారాయణ మధ్య మాటల యుద్ధం తీవ్రస్థాయికి చేరింది. ఆరోపణలు, ప్రత్యారోపణలతో ప్రారంభమైన ఈ వివాదం, చివరికి బహిరంగ చర్చకు రావాలంటూ సవాళ్లు విసురుకునే వరకు వెళ్లింది.

**ఏబీ వెంకటేశ్వరరావు ఆరోపణలు ఇవే..**

ఇటీవల వైసీపీ అధినేత జగన్ అమరావతిపై చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో ఏబీ వెంకటేశ్వరరావు స్పందిస్తూ, రాజధాని నిర్మాణంలో జాప్యానికి గల కారణాలను వివరించారు. "అమరావతికి పర్యావరణ అనుమతులు రాకుండా అడ్డుకునేందుకు చాలా పిటిషన్లు వేశారు. అందులో బొలిశెట్టి సత్యనారాయణ కూడా ఒకరు. ఆ పెద్దాయనతో సుప్రీంకోర్టు వరకు కేసులు వేయించి, పనులను మూడేళ్లపాటు సాగదీశారు. దీనివల్లే నిర్మాణం పూర్తికాలేదు. ఇప్పుడు మేం నిజాలు చెబుతాం, అబద్ధాలను ఖండిస్తాం" అంటూ ఏబీ వ్యాఖ్యానించారు.



**బొలిశెట్టి తీవ్ర స్పందన**

ఏబీ వెంకటేశ్వరరావు ఆరోపణలపై జనసేన నేత బొలిశెట్టి సత్యనారాయణ తీవ్రంగా స్పందించారు. ఆయన వ్యాఖ్యలు పూర్తిగా నిరాధారమని, అబద్ధాలను ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తాను అమరావతి రాజధానికి, రైతులకు ఎల్లప్పుడూ మద్దతుగా నిలిచానని గుర్తుచేశారు. తాను వేసిన కేసులు కేవలం అమరావతిలోని జరీబు భూములు, వరద ముంపు ప్రాంతాలు, పర్యావరణ పరిరక్షణ కోసం మాత్రమేనని, రాజధాని నిర్మాణాన్ని అడ్డుకోవడానికి కాదని స్పష్టం చేశారు."వైసీపీ పాలనలో ఏబీ వెంకటేశ్వరరావు కలుగులో దాక్కున్నప్పుడు, నేను జగన్ ప్రభుత్వ అరాచకాలకు వ్యతిరేకంగా పోరాడాను. అలాంటి నన్ను జగన్ మనిషి అనడం హాస్యాస్పదం. సంస్కారం లేకుండా తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోవాలి" అని బొలిశెట్టి హితవు పలికారు.

**బహిరంగ చర్చకు రావాలని సవాల్**

ఏబీ వెంకటేశ్వరరావు తనపై చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని బహిరంగ క్షమాపణ చెప్పాలని బొలిశెట్టి డిమాండ్ చేశారు. "దమ్ముంటే, నా ఆరోపణలపై మీడియా సమక్షంలో బహిరంగ చర్చకు రావాలి. సమయం, వేదిక మీరే నిర్ణయించండి" అంటూ ఎక్స్? వేదికగా సవాల్ విసిరారు.

# పోలీస్ ఔట్ పోస్ట్‌తో శాంతి భద్రతలు మెరుగుపడతాయి

## బాపట్ల డిఎస్పి రామాంజనేయులు




**రాయల్ జర్నలిజం (బాపట్ల), జనవరి 21:**
పోలీసు అవుట్ పోస్టు శాంతి భద్రతలకు దోహదపడుతుందని బాపట్ల డిఎస్పి రామాంజనేయులు అన్నారు. బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల మెయిన్ గేట్ సమీపంలో పోలీస్ అవుట్ పోస్ట్ ను బుధవారం ఏర్పాటు చేశారు . ఈ పోలీస్ ఔట్ పోస్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి బాపట్ల డి.ఎస్.పి రామాంజనేయులు హాజరై ఔట్ పోస్ట్ ను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాసంస్థల వద్ద పోలీస్ అవుట్ పోస్టు ఏర్పాటు చేయడం ద్వారా శాంతి భద్రతలు మెరుగుపడతాయని సమాజానికి చీడ పురుగు అయిన డ్రగ్ కల్చర్ కి దూరంగా ఉంటారని, విద్యార్థులు నిర్భయంగా విద్యాభ్యాసం చేయడానికి ఉపయోగపడుతుందని తెలిపారు . బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు ఔట్ పోస్ట్ ఏర్పాటుతో ట్రాఫిక్ నియంత్రణ , అల్లరి నివారణ, అసాంఘిక కార్యక్రమాలపై నిఘా పెరుగుతుందని చెప్పారు. బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరీ మానం నాగేశ్వరావు మాట్లాడుతూ విద్యార్థులు ముఖ్యంగా మహిళా విద్యార్థులు భయం లేకుండా విద్యాభ్యాసం చేయడానికి ఈ పోలీస్ అవుట్ పోస్టు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమాదేవి మాట్లాడుతూ విద్యాసంస్థల వద్ద అవుట్ పోస్ట్ ఏర్పాటు వలన భద్రతా చర్యలు సమాజానికి సానుకూల సందేశాన్ని ఇస్తాయని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమనకు అనుసంధాన కర్తగా ఆచార్యలు డి నిరంజన్ బాబు వ్యవహరించారు. ఈ కార్యక్రమమునకు సీఐ శ్రీనివాసరావు, ఎస్ఐ అలేఖ్య, బాపట్ల ఎడ్యుకేషనల్ సొసైటీ జాయింట్ సెక్రెటరీ దొడ్డపనేని వెంకయ్య చౌదరి, ట్రెజరర్ కోట వీర బ్రహ్మయ్య, ఎడ్యుకేషన్ సొసైటీ సభ్యులు, వివిధ విభాగ అధిపతులు , పోలీసు శాఖ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబం నుంచి ఎస్సై స్థాయికి

## గ్రామీణ ఆణిముత్యం భాను... ఎమ్మెల్యే ఏలూరి



రాయల్ జర్నలిజం (మార్టూరు), జనవరి 21:
నిరుపేద కుటుంబం నుంచి ఉన్నత విద్యను అభ్యసించి, కష్టపడి ఎస్సై స్థాయికి భాను ఎదగడం గర్వకారణమని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. బుధవారం మార్టూరులోని తన క్యాంప్ కార్యాలయంలో నాయు డుపేట ఎస్సై బాధ్యతలు చేపట్టిన శివరాత్రి భాను ఎమ్మెల్యే ఏలూరిని మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రజారక్షణే లక్ష్యంగా బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తిస్తూ మరిన్ని పదోన్నతులు సాధించాలని ఎమ్మెల్యే ఆకాం క్షించారు. మార్టూరు మండలం జొన్నతాళి గ్రామానికి చెందిన భాను నిరుపేద కుటుంబంలో జన్మించి, ఉన్నత విద్యను అభ్యసిస్తూ కష్టపడి పోలీసు శాఖలో ఎస్సై స్థాయికి చేరడం గ్రామీణ యువతకు ఆదర్శమని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. కష్టానికి తగ్గ ఫలితం తప్పకుండా దక్కుతుందనడానికి భాను జీవితం నిదర్శనమని అన్నారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు శాఖ కీలక పాత్ర పోషిస్తోందని, ఆ బాధ్యతను నిబద్ధతతో నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందాలని భాను కు ఎమ్మెల్యే ఏలూరి సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి ఎస్సై భాను ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.

# ప్రభుత్వ సంస్థలలో మౌలిక సదుపాయాల కల్పన కొరకు ప్రత్యేక వెబ్ సైట్




రాయల్ జర్నలిజం (బాపట్ల), జనవరి 21:
ప్రభుత్వ కార్యాలయాలు, వైద్యశాలలు, పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన కొరకు ప్రత్యేక వెబ్ సైట్ ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ప్రకటించారు. వివిధ శాఖల జిల్లా అధికారుల సమావేశంలో ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ సంస్థలలో మౌలిక సదుపాయాల కల్పనపై అధికారులతో బుధవారం ఆయన చర్చించారు. ప్రభుత్వ అధికారులు ఎవరైనా విరాళాలు ఇవ్వడానికి, వారి కార్యాలయంలో అవసరమైన ఫర్నిచర్ పొందడానికి ఒక వేదికగా ఈ వెబ్ సైట్ నిలుస్తుందని కలెక్టర్ చెప్పారు. అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు ఈ వెబ్ సైట్ లో లాగిన్ అయ్యే అవకాశం కల్పిస్తామన్నారు. తమ కార్యాలయాలలో ఫర్నిచర్, లేదా కంప్యూటర్లు, లేదా కుర్చీలు, ప్రింటర్లు, వంటివి అవసరమైతే ఆ వెబ్ సైట్ లో నిక్షిప్తం చేయాలన్నారు. అది చూసిన వారెవరైనా సహకరించవచ్చన్నారు. ప్రభుత్వ అధికారులంతా ఇందులో భాగస్వాములయ్యే అవకాశం కల్పిస్తామన్నారు. అధికారులంతా సమిష్టిగా పనిచేయడానికి వేదికగా ఉంటుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, ప్రభుత్వ పాఠశాలలు, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు, ప్రాంతీయ వైద్యశాలల్లో మెరుగైన వసతుల కల్పనకు ఈ వెబ్ సైట్ వేదికగా మారుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రజలకు ఎంతో ప్రయోజనకరమన్నారు. పేద విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా అంతా మేలు జరుగుతుందన్నారు. వసతి గృహాలలో విద్యార్థులకు ఏదైనా సమస్య వచ్చినా, పుస్తకాలు, నోట్ బుక్స్, దుప్పట్లు, గీజర్, ఫ్యాన్లు, మంచాలు, తదితర వస్తువులేమైన అవసరమైతే ఈ వెబ్ సైట్ లో సంబంధిత అధికారి నమోదు చేస్తారన్నారు. అలానే వైద్యశాలలో దుప్పట్లు, ఫ్యాన్లు, ఫినాయిల్, తదితరమైనవి అవసరమైతే ఇందులో స్పష్టమైన వివరాలతో నిక్షిప్తం చేయవచ్చన్నారు. ఏ అధికారైనా విరాళంగా ఇవ్వాలనుకుంటే తక్షణమే స్పందించి ఇవ్వడానికి సదరు అధికారులను సంప్రదించవచ్చన్నారు. ప్రజలకు సేవ చేసే గొప్ప భాగ్యం, అవకాశం అధికారులకు ఇక్కడ దొరుకుతుందన్నారు. వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకుని బాపట్ల జిల్లాలోని అన్ని శాఖల అధికారులను అనుసంధానిస్తూ వెబ్ సైట్ రూపొందించాలని సచివాలయాల జిల్లా కోఆర్డినేటర్ యశ్వంత్, నూతనంగా నియమితులైన బాపట్ల జిల్లా ఐటి మేనేజర్ లక్ష్మీవెంకట గోపీనాథ్ లకు సూచించారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ ఏవో మల్లికార్జునరావు, తదితరులు ఉన్నారు.

# ఎన్నడూ లేని విధంగా ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించాలి

**ఈ నెల 24 వ తేదీ కల్లా 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లు పూర్తి చేయాలి**

**జిల్లా, మండల, గ్రామ స్థాయిలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించాలి**

**జిల్లా కేంద్రంలో ని ప్రతి కార్యాలయం లో ఆవరణలో జాతీయ పతాకం అవిష్కరించాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్**



రాయల్ జర్నలిజం (బాపట్ల), జనవరి 21 :
ఈనెల 26న జిల్లా కేంద్రంలో నిర్వహించే 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని న్యూ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కేంద్రం లో ఈ నెల 26 న పోలీసు పెరేడ్ గ్రౌండ్ నందు నిర్వహించే 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణపై ముందస్తు ఏర్పాట్లు పై సమన్వయ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 26న జిల్లా కేంద్రం పోలీస్ పెరేడ్ మైదానం నందు నిర్వహించే 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలను అధికారులు అందరు సమన్వయం తో పని చేసి ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. 26 న జిల్లా కేంద్రం లోని పోలీస్ పెరేడ్ మైదానము నందు ఉదయం 9 గంటలకు జాతీయ పతాక ఆవిష్కరణ జరుగుతుందని ఇందుకోసం అన్ని ఏర్పాట్లును ఈ నెల 24 సాయంత్రం కల్లా ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జాతీయ పతాకం, ప్రధాన వేదిక వద్ద స్టేజ్ డెకరేషన్, మరియు పోలీస్ పెరేడ్ కోసం పోలీసులు,మాజీ సైనికులు, యన్ సి సి, స్కౌట్ పోలీసు బ్యాండ్, విద్యార్థుల పెరేడ్ చక్కగా నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని దీనిపై ప్రత్యేక దృష్టి సాధించాలని డిఎస్పీని ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని మొత్తానికి జాయింట్ కలెక్టర్ నోడల్ ఆఫీసర్ గా వ్యవహరిస్తారు అన్నారు. శకటాలు, స్టాల్స్, సిట్టింగ్ ప్రోటోకాల్ ఏర్పాట్లును డిప్యూటీ కలెక్టర్, బాపట్ల ఆర్డీఓ,తహశీల్దార్ చూడాలన్నారు. జాతీయ సమైక్యత ఉట్టిపడేలా, మన సంస్కృతి సాంప్రదాయాలు ఉండే విధానగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుటకు ఏర్పాట్లు చేయాలని, మంచి చాతుర్యం కలిగిన యాంకర్స్ ను అందుబాటులో ఉంచాలని డీఈఓ ను ఆదేశించారు. పోలీస్ పెరేడ్ మైదానం నందు యల్ ఈ డి లు, టెంట్స్ ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి ఈ ఈ ను ఆదేశించారు. గ్రౌండ్ నందు అంబులెన్స్ మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని డిఎంహెచ?కి సూచించారు. ఆయా శాఖల ఆధ్వర్యంలో అమలవుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలు తెలియజేసేలా శకటాల ప్రదర్శన మరియు ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలపై స్టాల్స్ ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. జిల్లా, మండల, గ్రామ స్థాయిలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించాలని,జిల్లా కేంద్రంలో ని ప్రతి కార్యాలయం లో ఆవరణలో జాతీయ పతాకం అవిష్కారణ చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రముఖులకు, మీడియాకు,విద్యార్థుల కు హాజరైన వారికి స్నాక్స్, వాటర్ అందించాలని డి ఎస్ ఓ ను,గ్రామీణ నీటి సరఫరా శాఖ ఎస్ ఈ ను ఆదేశించారు. వివిధ శాఖల ద్వారా ప్రతిభ కనబరిచిన ఉద్యోగస్తులకు, జిల్లాలో వివిధ రకాలు గా సేవ చేసిన స్వచ్ఛంద సంస్థలు, జాతీయ స్థాయి లో గుర్తింపు పొందిన వారికి, జిల్లాలో ఇతర కార్యక్రమాలు బాగా చేసిన వారికి ప్రశంసా పత్రాలు అందజేయడం జరుగుతుందని, ప్రశంసా పాత్రల వివరాలను కలెక్టరేట్ లోని ఏ ఓ కి జాబితాను అందజేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో బాపట్ల, చీరాల ఆర్డీఓ లు, పి.గ్లోరియా, చంద్రశేఖర్ నాయుడు, కలెక్టరేట్ ఏ ఓ.మల్లిఖార్జున రావ్, పశుసంవర్ధక శాఖ జె డి.వేణు గోపాల్, ఏ డి,ఐ పిఆర్, పి.వెంకట్రమణ, సి పి ఓ.ఏ.ఎస్.రాజు, డి యం హెచ్ ఓ.డాక్టర్ విజయమ్మ, డిప్యూటీ కలెక్టర్ లవన్న, ఐ. సి డి ఎస్,గృహ నిర్మాణ సంస్థ పి డి లు, రాధమాదవి, వెంకటేశ్వర రావు, ఇంచార్జి జిల్లా వ్యవసాయ అధికారిణి అన్నపూర్ణ, మునిసిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి,ఆర్ బి.ఈ ఈ అరుణ, కలెక్టరేట్ కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ షఫీ, బాపట్ల, తహశీల్దార్లు, షేక్ సలీమా, పోలీసు శాఖ నుండి డి ఎస్ పి,వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటకశాఖ అధికారిగా షేక్ అలి అస్గర్ బాధ్యతలు స్వీకరణ



రాయల్ జర్నలిజం (బాపట్ల), జనవరి 21:
పర్యాటక అభివృద్ధి పనులు ముమ్మరంగా ముందుకు వెళ్తున్నాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. కలెక్టరేట్ లో నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లా పర్యాటక శాఖ కార్యాలయాన్ని కలెక్టర్ బుధవారం ప్రారంభించారు. పర్యాటకరంగంగా బాపట్ల జిల్లా అభివృద్ధి జరుగుతున్న నేపథ్యంలో జిల్లా పర్యాటకశాఖ అధికారిగా షేక్ అలి అస్గర్ ను ప్రభుత్వం నియమించిందని కలెక్టర్ చెప్పారు. పర్యాటక రంగం అభివృద్ధికి సలహాలు, నిర్ణయాలు, అమలు, పర్యవేక్షణ చేసే అధికార బృందాన్ని బాపట్లలో మరింత బలోపేతం చేశామన్నారు. ఇకనుంచి పర్యాటక ప్రాంతాల అభివృద్ధి మరింత వేగంతో క్రియాశీలంగా ముందుకు వెళ్తాయని చెప్పారు. పర్యాటకశాఖ కార్యకలాపాలు ప్రారంభమైన నేపథ్యంలో పర్యాటకశాఖ కార్యాలయాన్ని కలెక్టరేట్ లో ప్రారంభించినట్లు తెలిపారు. ఆ శాఖకు అధికారితో పాటు మరో ముగ్గురు ఉద్యోగులను ప్రభుత్వం నియమించిందన్నారు. కార్యాలయానికి అవసరమైన కంప్యూటర్లు, కుర్చీలు, టేబుల్లు, ప్రింటర్లు తదితరమైనవి సమకూర్చామన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పర్యాటకులు, జిల్లాలోని ప్రజలు ఎవరికైనా ఏదైనా సందేహాలు ఉంటే జిల్లా పర్యాటక శాఖ అధికారిని సంప్రదిం చవచ్చన్నారు. పర్యాటక శాఖ అధికారి ఫోన్ నెంబర్: 63023 79835 ను ప్రభుత్వ కార్యాలయాల పని వేళల్లో కాల్ చేయవచ్చున్నారు. సూర్యలంక, వాడరేవు, పాండురంగాపురం, రామాపురం బీచ్ ల లభివృద్ధితో పర్యాటక రంగం మరింత ప్రాచుర్యంలోకి రానుందన్ని చెప్పారు. ఆయన వెంట జిల్లా పర్యాటక శాఖ అధికారి షేక్ అలి అస్గర్, కలెక్టరేట్ ఏవో మల్లికార్జునరావు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# స్టేట్ అండర్ 14 క్రికెట్ టీం లో ఎంపికైన బాపట్ల జిల్లా విద్యార్థి

## అభినందించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్



**రాయల్ జర్నలిజం (బాపట్ల), జనవరి 21:**
ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్ 14 స్టేట్ క్రికెట్ టీం లో బాపట్ల పట్టణానికి చెందిన లిటిల్ ఫ్లవర్ స్కూల్ విద్యార్థి అబ్దుల్ సాద్ ఉనైస్ ఎంపిక కావడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి .వినోద్ కుమార్ తెలిపారు.బుధవారం స్థానిక కలెక్టరేట్ కార్యాలయంలో అబ్దుల్ సాద్ ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్టేట్ అండర్ 14 క్రికెట్ టీం లో బాపట్ల పట్టడానికి చెందిన అబ్దుల్ సాద్ ఎంపీ కావడం సంతోషదాయకమన్నారు . విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా తమ ప్రతిభను కనబరిచాలన్నారు. అదే స్ఫూర్తితో చిన్ననాటి నుండి క్రికెట్ మీద మక్కువతో అండర్ 14 జిల్లా సెలక్షన్ లో జిల్లా టీం లో ఎంపిక కావడం జరిగిందన్నారు. పేరేచర్ల లో జరిగిన జిల్లా టీం లో 3 మ్యాచుల్లో 220 పరుగులు, 5 వికెట్లు సాధించి ఉత్తమ కనపరచడంతో సెంట్రల్ జోన్జో టీం లో స్థానం సాధించడం జరిగిందన్నారు. జోన్ మ్యాచెస్ లో 6 ఇన్నింగ్స్ లో 16 వికెట్లు సాధించడంతో అబ్దుల్ సాద్ ను స్టేట్ టీం కి ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఇదే స్ఫూర్తితో స్టేట్ టీంలో కూడా ప్రతిభ కనబరిచి జిల్లాకు మంచి పేరు తేవాలని ఆయన తెలిపారు. అబ్దుల్ సాద్ ను చిన్ననాటి నుంచి కోచింగ్ ఇస్తున్న కోచ్ సయ్యద్ అమీర్ ను సాద?నైస్ ను ప్రోత్సహిస్తున్న బాపట్ల క్రికెట్ అసోసియేషన్ సభ్యులను ఆయన అభినందించారు.

RNI : APBIL/2023/86665
రాయల్ జర్నలిజం
నిజానికి రాయల్ స్వరం
ద్వి భాషా దినపత్రిక
ROYAL JOURNALISM

# నియోజకవర్గ బీసీ సంఘం అధ్యక్షులుగా జొన్న బాలకృష్ణ

**కొవ్వూరు**



కొవ్వూరునియోజకవర్గం బీసీ సంఘం అధ్యక్షులుగా జొన్న బాలకృష్ణ నియమితులయ్యారు. కొవ్వూరు మండలం ఐపంగిడి గ్రామానికి చెందిన కొవ్వూరు మండల తెలుగు యువత అధ్యక్షులు మరియు ఏఎంసి డైరెక్టర్ జొన్న బాలకృష్ణ ని నియమిస్తూ బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు గంగుల గోపాలకృష్ణ యాదవ్ తెలిపారు. ఈ పదవి కాలవ్యవధి రెండు సంవత్సరాలు జొన్న బాలకృష్ణ మాట్లాడుతూ తనకు ఈ పదవి రావడానికి సహకరించిన జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్యకు రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షులు ముద్దాడ గణేష్ యాదవ్ కి తూర్పుగోదావరి జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు గంగుల గోపాలకృష్ణ యాదవ్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. నియోజవర్గ బీసీ సంఘ సభ్యులకు అందుబాటులో ఉంటానని నీతి నిజాయితీతో సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని తెలియజేశారు.

# ఈగల్ ఎలైట్ యాంటీ నార్కోటెక్ గ్రూప్ ఫర్ లా అండ్ పోస్ట్ మెంట్ టీం ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన సదస్సు




**ఏలూరు**

స్థానిక ఆర్ర్ పేట నందు గల శ్రీ శర్వాణి పాఠశాలలో యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడేందుకు విద్యార్థులలో అవగాహన పెంచేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈగల్ ఎలైట్ యాంటీ నార్కోటెక్ గ్రూప్ ఫర్ లా అండ్ పోస్ట్ మెంట్ టీం ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించబడింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఈగల్ టీం అధికారి సబ్ ఇన్స్పెక్టర్ బి ఉదయభాస్కర్ విద్యార్థిలను ఉద్దేశించి మాట్లాడుతూ మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలు వాటికి అలవాటు పడితే జరిగే శారీరక మానసిక మరియు సామాజిక నష్టం గురించి నిజజీవితంలో జరిగిన ఉదాహరణలతో వివరించారు ప్రతి పాఠశాలలో చురుకుగా పనిచేయాలని పిలుపునిచ్చారు మీ చుట్టుపక్కల ప్రాంతంలో డ్రగ్స్ వినియోగం రవాణా జరిగితే 1972 నంబర్ కు సమాచారం తెలియజేయాలని తెలిపారు పాఠశాల డైరెక్టర్ కే మదన్ మోహన రాజు మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తుతో ఉన్నత లక్షణాలు సాధించాలంటే వ్యసనాలకు దూరంగా ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల అడ్వైజర్ ఎస్ సత్యనారాయణ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి జి రత్నకుమారి ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం సిపిఎం

## సీపీఎం డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి పిలుపు



**సత్తుపల్లి**

ఖమ్మం జిల్లా సత్తుపల్లి : స్థానిక సిపిఎం సత్తుపల్లి డివిజన్ కమిటీ సమావేశం జాజిరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగినది, ఈ సమావేశం సందర్భంగా సిపిఎం డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూసమస్యల పైన ప్రజల పక్షాన నికరంగా పోరాటం నిర్వహిస్తున్న సిపిఎం పార్టీ అభ్యర్థులను ఎన్నికలలో గెలిపించాలని అభ్యర్థుల గెలుపు కోసం పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని సిపిఎం డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ సత్తుపల్లి కల్లూరు లో పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న రోడ్లు ఇండ్లు ఇండ్ల స్థలాలు జనగామ పట్టణ అభివృద్ధి ప్రణాళికాబద్ధంగా జరగాలని ,పట్టణంలో నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేయాలని అలాగే పట్టణ సుందరీ కరణ జరగాలని సత్తుపల్లి ఏర్పడినప్పటి నుండి స్థాయి అభివృద్ధి పెద్దగా జరగలేదని పట్టణం అభివృద్ధి అయితేనే సత్తుపల్లి అభివృద్ధి కావడానికి అవకాశం ఉంటదని అందుకోసం ప్రజా సమస్యల పైన పట్టణ సమస్యల పైన ప్రణాళికాబద్ధంగా పనిచేస్తున్న సిపిఎం పార్టీ నుంచి పోటీ చేసే అభ్యర్థులను గెలిపిస్తే సత్తుపల్లి కల్లూరు పట్టణం మరింత ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతు కులం మున్సిపల్ కౌన్సిల్ పంపితే అభివృద్ధి చెందుతుందని కౌన్సిలర్లు అనేక సందర్భాల్లో మున్సిపల్ వేదికగా ప్రజా సమస్యల్ని గొంతెత్తి వాటి పరిష్కారం కోసం కృషి చేసిన చరిత్ర సిపిఎం కు ఉన్నదని వివరించారు సిపిఎం మాట్లాడుతూ నీతి నిజాయితీగా విలువలకు కట్టుబడి పని చేసే సిపిఎం పార్టీ నుండి పోటీ చేసే అభ్యర్థులను ప్రజలు ఆదరించి పట్టణంలో అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని కోరారుఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మోరంపూడి పాండురంగారావు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు చలమాల విఠ్రావు, డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు కొలిక పోగు సర్వేశ్వరరావు, అయినాల రామలింగేశ్వర రావు, తన్నీరు కృష్ణార్జున రావు, మండల కార్యదర్శి జాజిరి జ్యోతి, సిపిఎం మండల కార్యదర్శి పెనుబల్లి గాయం తిరుపతిరావు కల్లూరు మండల కార్యదర్శి మాదాల వెంకటేశ్వరావు, వేంసూర్ మండల కార్యదర్శి అరవపల్లి జగన్మోహన్రావు, డివిజన్ కమిటీ సభ్యులు, నల్లబోతు మోహన్ రావు, పాకలపాటి ఝాన్సీ, శీలం కరణ,మిట్టపల్లి నాగమణి, దోమ తొట్టి పుల్లయ్య, మరియు తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి నాయకులను సత్కరించిన తోట

**తాళ్లపూడి**

కొవ్వూరు నియోజకవర్గ ఇంచార్జి తలారి వెంకటరావు ఆధ్వర్యంలో జరిగిన నియోజకవర్గ విసృత్త స్థాయి సమావేశం కు ముఖ్య అతిథిలుగా విచ్చేసిన జిల్లా అధ్యక్షుడు చెల్లిబోయిన వేణు గోపాల కృష్ణ,రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు జక్కంపూడి రాజా,పార్లమెంట్ ఇంచార్జ్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్,రాష్ట్ర అధికార ప్రతినిధి నాగార్జున యాదవ్, నియోజకవర్గ ఇంచార్జి తలారి వెంకటరావు,పరిశీలకులు గిరిజాల బాబు ను పుష్ప గుచ్చం ఇచ్చి శాలువాతో సత్కరించిన తూర్పుగోదావరి జిల్లా మాజీ ప్రచార కమిటీ అధ్యక్షులు తోట రామకృష్ణ. ఈ కార్యక్రమంలో తాళ్లపూడి,చాగల్లు,కొవ్వూరు



టౌన్,రూరల్నాయకులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# మొంథా తుఫాను పంట నష్ట పరిహారాలను రైతులకు వెంటనే చెల్లించాలి

## ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు డిమాండ్

**ఉంగుటూరు/కైకరం(జనవరి 21):**




మొంథా తుఫాను నష్టపరిహారాలను రైతులకు, కౌలు రైతులకు వెంటనే చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు.బుధవారం ఉంగుటూరు మండలం కైకరంలోని ప్రజా సంఘాల కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ముఖ్య నాయకులు సమావేశం ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా కె.శ్రీనివాస్ మాట్లాడుతూ మొంథా తుఫాను వలన జిల్లాలో వేలాది ఎకరాలలో పంటలు దెబ్బతిని రైతాంగం తీవ్రంగా నష్టపోయారని చెప్పారు. నష్టపోయిన రైతులను అన్ని విధాలా ఆదుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. రబీ సాగు ప్రారంభమైనా నష్టపోయిన రైతులకు ఇంతవరకు నష్టపరిహారాలు ఇవ్వలేదని, ఖరీఫ్ నష్టాలు రావడంతో రబీ సాగుకు పెట్టుబడికి అన్నదాతలు అష్ట కష్టాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్ పుట్స్ సబ్సిడీ వెంటనే అందించాలని కోరారు. పంటల బీమా ప్రీమియంతో నిమిత్తం లేకుండా పంటల బీమా పథకం వర్తింప జేసి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అన్నదాత సుఖీభవ పెట్టుబడి సాయం కౌలు రైతులకు అందించకపోవడం అన్యాయమన్నారు. కౌలు రైతులకు కూడా పెట్టుబడి సాయం ఇస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. కౌలు రైతులకు పెట్టుబడి సాయం అందించి ఆదుకోవాలని కోరారు. పెంచిన ఎరువులు ధరలు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఎరువుల ధరలను దారుణంగా పెంచి వేయడంతో సాగు ఖర్చులు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. రబీ సాగు సమయంలో యూరియా, ఇతర ఎరువులు కొరత రాకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సీనియర్ నాయకులు గుత్తికొండ వెంకటకృష్ణారావు మాట్లాడుతూ జిల్లాలోని రైతాంగ సమస్యలు పరిష్కరించాలని కోరారు.

# ఉపాధి హామీ నిధులు 12 లక్షల తో సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ



**ద్వారక తిరుమల**ద్వారకతిరుమల గ్రామంలో శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు ప్రత్యేక కృషితో ఇప్పటి వరకు రహదారి సౌకర్యం లేని సుమారు 30 గృహాలకు ఇటీవలే శాసన సభ్యులు మద్దిపాటి వెంకటరాజు ని కలిసి విన్నవించగా వెంటనే ఉపాధిహామీ నిధులు 12 లక్షలతో నిధులు మంజూరు చేశారు.బుధవారం ఉదయం గ్రామ సర్పంచ్ కుంటం స్వర్ణలత రహదారి నిర్మాణానికి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు ఇమ్మడి రత్నజి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్, గ్రామ టీడీపీ అధ్యక్షులు పాకనాటి శేషుబాబు,గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు కోట అంజిబాబు, గ్రామ బిజెపి అధ్యక్షులు మెట్టపల్లి మాణిక్యాలరావు, గ్రామ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గువ్వల మావుళ్ళ రావు,అందుగులరాములు, గోరంట్ల చంద్రశేఖర్,నాగు, తదితరులు పాల్గొన్నారు.

# 8 గ్రాముల బంగారం విరాళం



**భీమవరం**

పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం పట్టణం లో వేంచేసి ఉన్న ప్రముఖ ఇలవేలుపు ఆరాధ్య దైవం... శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి స్వర్ణ వస్త్రం నిధికి భీమవరం కి చెందిన వేగ్నేశ్న భరత్ కుమార్ వరలక్ష్మి నాగ ప్రసన్న దంపతులు 8 గ్రాముల బంగారం విరాళంగా అందచేసినారు వీరికి ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మ శ్రీ మద్దిరాల మల్లికార్జున శర్మ పూజలు ఆశీర్వచనాలు నిర్వహించారు.వీరికి ఆలయ సహాయ కమిషనర్ బుద్ధ మహాలక్ష్మి నగేష్ శేషవస్త్రం అందచేసినారు ఆలయ చైర్మన్ బి నాగభూషణం మరియు ధర్మకర్తలు అమ్మవారి ఫోటో ప్రసాదాలు అందచేసినారు

# శ్రీ మావుళ్ళమ్మ రజక సంఘం ఆధ్వర్యంలో అన్నదానం అభినందనీయం

/భీమవరం



పశ్చిమగోదావరి జిల్లా భీమవరం 37 వార్డు సత్య కృష్ణ థియేటర్ సమీపంలో గత ఐదు శతాబ్దాలుగా సంక్రాంతి పండుగ సందర్భంగా శ్రీ మావుళ్ళమ్మ జాతర కమిటీ ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా జాతర మహోత్సవాలు నిర్వహించి ఆఖరి రోజు భక్తులకు అఖండన సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాగితం రమణ, చింతాడ శ్రీనివాస్, నరమామిడి గంగారం, సునీల్ ఎలక్ట్రానిక్స్ అధినేత శ్రీ మావుళ్ళమ్మ రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వార్షిక మావుళ్ళమ్మ జాతర మహోత్సవం అనంతరం భీమవరం సత్య కృష్ణ థియేటర్ ప్రాంగణం లో శ్రీ మావుళ్ళమ్మ రజక సంఘం ఆధ్వర్యంలో అఖండన సమారాధన నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా అమ్మవారికి ధూప దీప నైవేద్యాల సమర్పించి నిర్వాహకులు పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సుమారు 1500 మంది భక్తులకు అఖండన సమారాధన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా గ్రామ శాంతిని కోరుతూ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ ఈ జాతర మహోత్సవాలు నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి పూర్తిగా సహకరిస్తున్న దాతలకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి 37 వార్డ్ సత్య కృష్ణ థియేటర్ శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారు సేవా సమితి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత ధోభీ మహా సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు. చింతాడ శ్రీనివాస్, ప్రముఖ వ్యాపారవేత్త కాగిత వెంకటరమణ, ఆక్వా కంపెనీ డాక్టర్ నరమామిడి గంగారం సునీల్ ఎలక్ట్రానిక్స్ అధినేత సునీల్ రజక సంఘ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జలీల్ పార్థివ దేహానికి నివాళులర్పించిన : ఎమ్మెల్యే మట్ట రాగమయి దంపతులు



సత్తుపల్లి

ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణం- జలగం పార్క్ ఎదురుగ, అపార్ట్మెంట్ వాసి జలీల్ రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి పార్థివ దేహానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు, వారి స్నేహితులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి ,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ .

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# శ్రీశైలం డ్యామ్ మరమ్మతు పనుల్లో కదలిక..

## టెక్నికల్ టీమ్ ఏర్పాటు చేసిన కేంద్రం..



అమరావతి : ఎట్టకేలకు శ్రీశైలం ప్రాజెక్టు ప్లంజ్‌పూల్ మరమ్మతుకు మోక్షం లభించింది. మరమ్మతు పనులకు సంబంధించి సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ).. సాంకేతిక బృందాన్ని ఏర్పాటు చేసింది. ఈ బృందం ప్రాజెక్టుకు జరిగిన నష్టాన్ని అంచనా వేయనుంది. ప్లంజ్‌పూల్ మరమ్మతులపై అధ్యయనం చేసి.. డ్యామ్ భద్రతకు తీసుకోవాల్సిన చర్యలపై కీలక సిఫార్సులు చేయనుంది. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ, అంధ్రప్రదేశ్ జనవనరుల శాఖ చేసిన విజ్ఞప్తుల మేరకు కేంద్రం జల సంఘం ఈ నిర్ణయం తీసుకుంది.ఏళ్లుగా ఎదురుచూస్తున్న శ్రీశైలం ప్రాజెక్టు ప్లంజ్‌పూల్ మరమ్మతు పనులకు మోక్షం లభిచింది. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ), ఏపీ జలవనరుల శాఖ విజ్ఞప్తి మేరకు ప్రత్యేక సాంకేతిక బృందాన్ని ఏర్పాటు చేసింది సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ). సీడబ్ల్యూసీ చీఫ్ ఇంజనీర్ (డిజైన్స్) వివేక్ త్రిపాఠి అధ్యక్షతన ఈ టెక్నికల్ టీమ్ ఏర్పాటు చేసింది. ఈ బృందంలో సోమేశ్ కుమార్, సుమంత్, అరుణ్ ప్రతాప్, మధుకాంత్ గోయల్ (జల సంఘం), మనీశ్ గుప్తా (సెంట్రల్ సాయిల్ అండ్ మెటీరియల్ రీసెర్చ్ స్టేషన్), ఎంకే వర్మ (సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్), శైలేంద్ర సింగ్ (జియొలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా), శ్రీశైలం డ్యాం చీఫ్ ఇంజనీర్ సభ్యులుగా నియమించింది. కాగా, తమ సభ్యుల పేర్లు కూడా వెల్లడించాలంటూ తెలంగాణ నీటిపారుదల శాఖ, కృష్ణా నదీ యాజమాన్య బోర్డును సీడబ్ల్యూసీ కోరింది. ఈ బృందం ప్రాజెక్టు ప్రాంతంలో పర్యటించి.. ప్లంజ్‌పూల్ మరమ్మతులపై అధ్యయనం చేయనుంది.శ్రీశైలం డ్యామ్‌తో పాటు ప్లంజ్‌పూల్ మరమ్మతు అంశం ఆరేడేళ్లుగా మగ్గుతూ వస్తోంది. నిపుణుల కమిటీలు చేసిన సిఫార్సులు కూడా కాగితాలకే పరిమితం అయ్యాయి. శ్రీశైలం డ్యామ్ దిగువ భాగంలో ఆఫ్రాన్, ప్లంజ్‌పూల్ దెబ్బతినడంతో డ్యామ్ భద్రతకే ప్రమాదం ఏర్పడింది. ఈ నేపథ్యంలో గతేడాది ఎన్డీఎస్ఏ చైర్మన్ అనిల్ జైన్ నేతృత్వంలోని బృందం డ్యామ్‌ను పరిశీలించింది. ప్రాజెక్టు భద్రతపై ఆందోళన వ్యక్తం చేసింది. శ్రీశైలం డ్యామ్, ప్లంజ్‌పూల్ మరమ్మతులపై తీసుకోవాల్సిన చర్యలపై 2025 మేలో సిఫార్సులు చేసింది.ఎన్డీఎస్ఏ సిఫార్సుల ప్రకారం.. శ్రీశైలం డ్యామ్ దిగువన ఉన్న ఆప్రాన్ నుంచి నుంచి 50- 220 మీటర్ల వరకు గుంత ఏర్పడింది. అంతేకాకుండా ప్లంజ్‌పూల్‌లో లోతు 122 మీటర్ల నుంచి 160 మీటర్ల వరకు ఉంది. ఇది ఇలాగే ఉంటే డ్యామ్ స్పిల్ వే దెబ్బతినే ప్రమాదం ఉందని తెలిపింది. అలా జరగకుండా ఉండాలంటే.. స్పిల్‌వే దెబ్బతినకుండా ఏర్పాటు చేసిన సిలిండర్లలో ఒకటి నుంచి 39 వరకు మార్చాలని చెప్పింది. ఇక 8వ బ్లాక్ నుంచి 12వ బ్లాక్ వరకు స్టెబిలిటీ ఎనాలిసిస్ చేయాలని సూచించింది. అయితే ఈ సూచనలన్నీ కేవలం కాగితాలకే పరిమితం అయ్యాయి.కాగా, ఆంధ్రప్రదేశ్ నిర్వహణలో ఉన్న శ్రీశైలం ప్రాజెక్టు, ప్లంజ్‌పూల్‌కు ఏ మేర నష్టం జరిగింది అని నిపుణుల బృందం అంచనా వేయనుంది. సాంకేతిక సమీక్ష నిర్వహించి.. ప్రపంచవ్యాప్తంగా ఇలాంటి డ్యామేజీలపై కేస్ స్టడీలను అధ్యయం చేస్తుంది. వాటిని పరిగణలోకి తీసుకుని.. అవసరమైన డ్రాయింగ్స్, డిజైన్స్ ఇవ్వనుంది.

# బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే అల్లుడు.. రేవంత్ బంధువు..




హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణ ఎదుర్కొంటున్న హరీష్ రావు, ప్రజల దృష్టిని మళ్లించేందుకే సృజన్ రెడ్డిపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి విమర్శించారు. సృజన్ రెడ్డి ముఖ్యమంత్రికి దూరపు బంధువైనప్పటికీ.. ఆయన బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డికి స్వయానా అల్లుడని గుర్తు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనూ సృజన్ రెడ్డికి అనేక కాంట్రాక్టులు దక్కాయని.. అప్పుడు లేని అభ్యంతరం ఇప్పుడెందుకని ప్రశ్నించారు. సింగరేణిలో 2014 నుండి జరిగిన అవినీతిపై దర్యాప్తు కోరుతూ కేంద్రానికి లేఖ రాయాలని కేటీఆర్, హరీష్ రావులకు ఆయన సవాల్ విసిరారు.తెలంగాణ రాజకీయాల్లో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం.. సింగరేణి కాంట్రాక్టుల అంశం ఇప్పుడు అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధానికి దారితీసింది. ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బంధువు సృజన్ రెడ్డిని లక్ష్యంగా చేసుకుని బీఆర్ఎస్ చేస్తున్న విమర్శలపై కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఘాటుగా స్పందించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణ ఎదుర్కొంటున్న మాజీ మంత్రి హరీష్ రావు, ప్రజల దృష్టిని మళ్లించేందుకే సృజన్ రెడ్డి పేరును తెరపైకి తెస్తున్నారని ఆయన ఆరోపించారు.సృజన్ రెడ్డికి సింగరేణి కాంట్రాక్టులు కట్టబెట్టారని బీఆర్ఎస్ నేతలు చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని కిరణ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. సృజన్ రెడ్డి కేవలం ముఖ్యమంత్రికి దూరపు బంధువు మాత్రమే కాదని.. ఆయన బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డికి స్వయానా అల్లుడనే విషయాన్ని గుర్తు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనూ సృజన్ రెడ్డితో పాటు ప్రతిమా శ్రీనివాస్, హర్ష వంటి వారికి కాంట్రాక్టులు దక్కాయని.. అప్పుడు లేని అభ్యంతరం ఇప్పుడెందుకని ప్రశ్నించారు. తన అల్లుడిని ఎందుకు బద్నాం చేస్తున్నారంటూ గతంలోనే కందాల ఉపేందర్ రెడ్డి స్వయంగా కేటీఆర్‌ను నిలదీశారని ఆయన పేర్కొన్నారు.ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణ ముమ్మరమవుతున్న కొద్దీ బీఆర్ఎస్ నేతల్లో వణుకు మొదలైందని.. అందుకే ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఎంపీ విమర్శించారు. సొంత ఇంటి అల్లుడి ఫోన్ కూడా ట్యాప్ చేశారని గతంలో కవిత చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంగా ప్రస్తావించారు. 2014 నుంచి 2026 వరకు సింగరేణిలో జరిగిన పరిణామాలపై పూర్తిస్థాయి దర్యాప్తు జరగాలని.. దీనిపై కేంద్ర గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డికి హరీష్ రావు, కేటీఆర్ లేఖ రాయాలని ఆయన సవాల్ విసిరారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం చర్చలు జరిపిన అంశాలపై లక్షల కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించడం కేవలం రాజకీయ లబ్ధి కోసమేనని కొట్టిపారేశారు.ఫోన్ ట్యాపింగ్ ద్వారా సేకరించిన సమాచారాన్ని గత పాలకులు ఎలా దుర్వినియోగం చేశారో త్వరలోనే ఆధారాలతో సహా బయటపడుతుందని కిరణ్ కుమార్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో కేటీఆర్, హరీష్ రావుల బంధువులకు సింగరేణిలో పెద్ద ఎత్తున కాంట్రాక్టులు కట్టబెట్టారని, అప్పటి అవినీతిని కప్పిపుచ్చుకోవడానికే ఇప్పుడు సృజన్ రెడ్డి పేరును వాడుకుంటున్నారని ఆరోపించారు. రాష్ట్ర సంపదను దోచుకునే ఉద్దేశం ముఖ్యమంత్రికి లేదని.. చట్టప్రకారమే విచారణలు సాగుతాయని ఆయన స్పష్టం చేశారు.


# ఎట్టకేలకు మరో కొత్త హైవే..

## హైదరాబాద్ వెళ్లే వారికి 40 కిమీ తగ్గనున్న దూరం.. రూ.881 కోట్లతో నాలుగు వరుసలుగా



అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, కేంద్రం కలిసి నేషనల్ హైవేల నిర్మాణం వేగవంతం చేసింది. పల్నాడు జిల్లాలో పేరేచర్ల నుంచి కొండమోడు వరకు నాలుగు వరుసల రోడ్డు విస్తరణ పనులు జోరుగా సాగుతున్నాయి. 2027 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నా, ఇప్పటికే 11.57% పని పూర్తయింది. ఈ నేషనల్ హైవే ప్రాజెక్టుతో ప్రయాణ సమయం, ఖర్చు తగ్గి, ప్రాంత ఆర్థికాభివృద్ధికి ఊతం లభిస్తుంది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రం సహకారంతో నేషనల్ హైవేల నిర్మాణం, విస్తరణ ప్రాజెక్టుల్ని వేగవంతం చేసింది. పల్నాడు జిల్లాలో కీలకమైన హైవే విస్తరణ పనులు చకచకా సాగుతున్నాయి. గుంటూరు-హైదరాబాద్ మార్గంలో పేరేచర్ల నుంచి కొండమోడు వరకు నాలుగు వరుసల రోడ్డు విస్తరణ పనులు ఊపందుకున్నాయి. భూసేకరణ ప్రక్రియ విజయవంతంగా పూర్తి కావడంతో రోడ్డు విస్తరణ పనులు వేగంగా ముందుకు సాగుతున్నాయి. ఈ ప్రాజెక్టును 2027 ఏప్రిల్ నాటికి పూర్తి చేయాలని కాంట్రాక్టర్?కు ఎన్?హెచ్ అధికారులు టార్గెట్ పెట్టారు. ప్రాజెక్టు పురోగతిని పరిశీలిస్తే, 2025 డిసెంబర్ 31 నాటికి 10 శాతం పని పూర్తి కావాల్సి ఉండగా, ఇప్పటికే 11.57 శాతం పని పూర్తయింది. ఇది ప్రాజెక్టు సకాలంలో పూర్తయ్యే అవకాశాలను సూచిస్తోంది. ఈ రహదారి విస్తరణ ప్రాజెక్టు గుంటూరు నుంచి హైదరాబాద్ వెళ్లే ప్రయాణాన్ని సులభతరం చేస్తుంది. పేరేచర్ల నుంచి కొండమోడు వరకు రోడ్డును నాలుగు వరుసలుగా విస్తరిస్తున్నారు.కొండమోడు-పేరేచర్ల మార్గంలో వాహనాల రద్దీ పెరిగింది. అయితే ఈ పెరిగిన వాహనాల సంఖ్యకు తగ్గట్టుగా రోడ్డును విస్తరించలేదు. దీనివల్ల తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ ప్రమాదాలలో ఎంతోమంది ప్రాణాలను కోల్పోతున్నారు. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని కేంద్రం ఈ మార్గాన్ని జాతీయ రహదారిగా గుర్తించింది. దీనికి 167ఏజీ అనే నంబరును కేటాయించింది. ఈ రహదారి నిర్మాణ పనులను ఈపీసీ (ఇంజినీరింగ్, ప్రొక్యూర్‌మెంట్, కన్‌స్ట్రక్షన్) విధానంలో చేపట్టారు. ఈ విధానంలో, టెండర్లు పిలిచి, పనులను కాంట్రాక్టర్?కు అప్పగించారు. పనుల ప్రగతిని ఎప్పటికప్పుడు పరిశీలించి లక్ష్యం మేర జరిగేలా చూస్తున్నామని అధికారులు తెలిపారు. రోడ్డు విస్తరణ పనులు అనుకున్న సమయానికి, అనుకున్న విధంగా పూర్తయ్యేలా అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.పేరేచర్ల-కొండమోడు రహదారి విస్తరణ పనులు పూర్తయితే హైదరాబాద్ వెళ్లే వాహనదారులకు ఊరట దక్కినట్లే. గుంటూరు, అమరావతి నుంచి హైదరాబాద్?కు వెళ్లే ప్రయాణికులకు సుమారు 40 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది. దీనివల్ల ప్రయాణ సమయం ఆదా అవడమే కాకుండా.. ఇంధన ఖర్చు కూడా తగ్గుతుంది. ఈ రహదారి విస్తరణ పల్నాడు ప్రాంతంలో సిమెంట్ పరిశ్రమలకు, పేరేచర్ల దగ్గర ఉన్న క్వారీల నుంచి వచ్చే కంకర ఉత్పత్తుల రవాణాకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుంది. ఇటు గుంటూరు, పల్నాడు ప్రాంతాల నుంచి పత్తి, మిర్చి వంటి వాణిజ్య పంటల రవాణా సులభతరం అవుతుంది. ఈ మార్పులన్నీ ఈ ప్రాంత ఆర్థికాభివృద్ధికి దోహదపడతాయని భావిస్తున్నారు.మొత్తం 49.91 కిలోమీటర్ల రోడ్డును రూ.881.61కోట్లతో అభివృద్ధి చేయనున్నారు. ఈ హైవేలో నాలుగు బైపాస్?లు వస్తాయి. కొండమోడు దగ్గర 2.72, సత్తెనపల్లి వద్ద 11.17, మేడికొండూరు సమీపంలో 5.34కి.మీ మేర బైపాస్?లను నిర్మిస్తారు. రెండు మెయిన్ బ్రిడ్జిలు, 11 చిన్న బ్రిడ్జిలు కూడా వస్తాయి. సత్తెనపల్లి దగ్గర 2.. కొండమోడు, రెడ్డిగూడెం దగ్గర ఒక్కొటి చొప్పున మొత్తం నాలుగు చోట్ల అండర్?పాస్?లు నిర్మిస్తారు. ఆర్వోబీ 1, టోల్‌ప్లాజా 1 ఏర్పాటు చేస్తారు.

# సాయం పేరుతో కొత్త రకం మోసం.. ఇలాంటి కాల్స్‌ను అస్సలు నమ్మొద్దు!




అమరావతి :మానవత్వాన్ని ఆసరాగా చేసుకుని కొత్త మోసాలకు తెరలేపుతున్నారు కేటుగాళ్లు. ఆపదలో ఉన్న మహిళల పేరు చెప్పి.. మీ ప్రాంతం వారు నిస్సహాయ స్థితిలో ఉన్నారని చెబుతూ ఎమోషనల్‌గా టార్గెట్ చేస్తున్నారు. అంతేకాకుండా తాము జర్నలిస్టులు, అధికారులమని నమ్మిస్తున్నారు. వారిని సొంత ప్రాంతాలకు పంపించాలంటే డబ్బులు కావాలని.. అందుకే జర్నలిస్టులు, ఇతరులకు కాల్స్ చేస్తున్నారు. నిజమే అనుకుని డబ్బులు పంపిస్తే ఫోన్ స్విచ్ ఆఫ్ చేస్తున్నారు. అందుకే ఇలాంటి ఫోన్ కాల్స్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు. ఇప్పుడు అంతా డిజిటల్ మయం అయిపోయింది. ఏ పని చేయాలన్నా ఆన్‌లైన్‌లోనే జరిగిపోతోంది. దీన్నే సైబర్ నేరగాళ్లు ఆసరాగా చేసుకుంటున్నారు. అమాయకులను, డిజిటల్ అక్షరాస్యత లేనివాళ్లను టార్గెట్ చేస్తున్నారు. వారి వ్యక్తిగత సమాచారం, బ్యాంక్ వివరాలను కొల్లగొడుతూ అందిన కాడికి దోచేస్తున్నారు. ప్రజల్లో సైబర్ నేరాలపై అవగాహన పెరుగుతున్న నేపథ్యంలో.. సరికొత్త మార్గాల్లో మోసాలకు తెరలేపుతున్నారు. ప్రస్తుతం మనుషుల ఎమోషన్‌ను క్యాష్ చేసుకుంటున్నారు. ఇతరులు ఆపదలో ఉన్నారని, నిస్సహాయ స్థితిలో ఉన్నారని నమ్మబలుకుతూ అందిన కాడికి వసూలు చేస్తున్నారు.మానవత్వం పేరుతో కొత్త తరహా మోసానికి తెరలేపారు మోసగాళ్లు. ఈ నయా మోసంలో భాగంగా సైబర్ కేటుగాళ్లు కాల్ చేస్తారు. అనంతరం 'మీ ప్రాంతానికి చెందిన ఓ మహిళ పలానా రాష్ట్రంలో చిక్కుకుంది' అని చెబుతారు. అంతేకాకుండా ఆమె బ్యాగులన్నీ చోరీకి గురయ్యాయని.. ఆమె దగ్గర డబ్బులు లేవని నమ్మిస్తారు. ఈ క్రమంలో తమని జర్నలిస్టులుగా, స్థానిక అధికారులుగా ప్రచారం చేసుకుంటారు. ఇక అవతలి వ్యక్తికి నమ్మకం కలిగించాక.. ఎమోషనల్‌గా ట్రిగ్గర్ చేస్తారు.అందులో భాగంగా కొన్ని రోజులుగా పలానా మహిళ రైల్వేస్టేషన్‌లోనో, బస్ట్ స్టేషన్ ప్లాట్‌ఫారంపై ఉంటున్నారని చెబుతారు. తానే స్వయంగా భోజనాలు పెట్టించానని అంటారు. అయితే తాను సామాన్యుడినని.. ఆ మహిళను స్వగ్రామానికి పంపించాలంటే తన దగ్గర డబ్బులు లేవు అని చెబుతారు. మీరు మీ ప్రాంతంలోని అధికారులు, నాయకులకు చెప్పి ఆర్థికసాయం అందేలా చూడండి అంటూ నమ్మిస్తారు.మోసగాళ్లు ఫోన్లో చెప్పిన మాటలు నమ్మి అయ్యో పాపం అనుకుంటే మొదటికే మోసం వస్తుంది. రైలు టికెట్లు, భోజనాలకే కదా మేమే సాయం చేస్తాములే అని.. వారు పంపించిన ఫోన్‌పే, గూగుల్ నంబర్లకు డబ్బులు పంపిస్తే సైబర్ మోసగాళ్ల బుట్టలో పడ్డట్లే. మరి మీరు సాయం చేసిన వారు సురక్షితంగా మీ ప్రాంతానికి చేరుకున్నారా అని ఆరా తీస్తే.. అక్కడ ఎవ్వరూ ఉండరు. మళ్లీ మీరు ఆ నంబర్‌కు కాల్ చేస్తే స్విచ్ ఆఫ్ వస్తుంది.ఇలాంటి కొత్త తరహా మోసాలు ఏపీలోని పలు జిల్లాల్లో నమోదవుతున్నాయి. వైఎస్సార్ కడప, కర్నూలు, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు, కాకినాడ జిల్లాల్లో కొంతమంది జిల్లా అధికారులు, విలేకర్లకు.. సైబర్ నేరగాళ్లు ఫోన్లు చేసి ఇలా డబ్బులు అడుగుతున్నారట. ఇది నిజమేనని నమ్మి ఒకరిద్దరు డబ్బులు కూడా పంపించారని తెలుస్తోంది. దీంతో ఈ విషయం తెలిసి మిగతావారు జాగ్రత్తపడ్డట్లు సమాచారం. అందుకే ఇలాంటి ఫోన్స్ కాల్స్ పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు.

# వైసీపీ నేతకు షాక్.. డ్యాన్సర్లపై నీచంగా, వీడియో వైరల్.. కేసు నమోదు



అమరావతి :డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గానికి చెందిన వైఎస్సార్?సీపీ నేత భూపతిరాజు వెంకట సత్యనారాయణరాజు మహిళా డ్యాన్సర్లపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు ఏపీ మహిళా కమిషన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ నెల 23న కమిషన్ ముందు హాజరుకావాలని ఆయనకు నోటీసులు జారీ చేశారు. మహిళల గౌరవానికి భంగం కలిగించేలా మాట్లాడటం సరికాదని కమిషన్ ఛైర్?పర్సన్ రాయపాటి శైలజ తెలిపారు.డాక్టర్? బీఆర్? అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గానికి చెందిన వైఎస్సార్?సీపీ నేతపై ఏపీ మహిళా కమిషన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. గోగన్నమఠం గ్రామంలో మహిళా డ్యాన్సర్లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వైఎస్సార్?సీపీ నేత భూపతిరాజు వెంకట సత్యనారాయణరాజు కు నోటీసులు జారీ చేసింది. ఈ నెల 23న కమిషన్? ముందు హాజరుకావాలని కమిషన్? ఛైర్?పర్సన్? రాయపాటి శైలజ ఆయనకు సమన్లు ఇచ్చారు. భూపతిరాజు వెంకట సత్యనారాయణరాజు చేసిన వ్యాఖ్యలు సరికాదన్నారు మహిళా కమిషన్? ఛైర్?పర్సన్? రాయపాటి శైలజ. మహిళల గౌరవానికి భంగం కలిగించేలా మాట్లాడటం తప్పని.. అందుకే ఆయనను కమిషన్? ముందు హాజరుకావాలని ఆదేశించారు.'డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గం గోగన్నమఠం గ్రామంలో మహిళా డ్యాన్సర్లపై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. మహిళల గౌరవాన్ని అవమానించే ఈ ఘటనను మహిళా కమిషన్ సుమోటాగా స్వీకరించింది. డ్యాన్సర్ల పట్ల హద్దులు దాటిన ప్రవర్తనకు దారి తీసేలా ఒత్తిడి చేయడం తీవ్రంగా అభ్యంతరకరం. జనవరి 23న రాష్ట్ర మహిళా కమిషన్ ముందు హాజరుకావాలని సమన్లు జారీ చేశాం. మహిళల గౌరవ పరిరక్షణ విషయంలో కమిషన్ మౌనంగా ఉండదు' అన్నారు రాయపాటి శైలజ.సంక్రాంతి పండుగ సందర్భంగా గోగన్నమఠం గ్రామంలో జరిగిన నృత్య ప్రదర్శనలో భూపతిరాజు వెంకట సత్యనారాయణరాజు కొందరు డ్యాన్సర్లపై అసభ్యకరమైన వ్యాఖ్యలు చేశారన్నారు రాయపాటి శైలజ. ఈ విషయం సోషల్ మీడియా ద్వారా మహిళా కమిషన్ దృష్టికి వచ్చిందని తెలిపారు. మహిళల గౌరవాన్ని కాపాడటంలో కమిషన్ ఎప్పుడూ ముందుంటుందన్నారు. మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం, వారి వీడియోలు తీయడం, డ్యాన్సర్లను అసభ్యంగా నృత్యం చేయాలని ఒత్తిడి చేయడం చాలా సిగ్గుచేటన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు, ప్రవర్తన మహిళల వ్యక్తిగత గౌరవం, స్వేచ్ఛ, భద్రతపై ప్రత్యక్ష దాడితో సమానమనకపానేజఈ సంఘటన సమాజం తలదించుకునేలా చేసిందన్నారు. ఈ ఘటనపై ఇప్పటికే నిందితుడైన భూపతిరాజు వెంకట సత్యనారాయణరాజుపై ఎఫ్?ఐఆర్? నమోదైంది. ఈ కేసులో పూర్తి వివరాలు, సాక్ష్యాలను వెంటనే సమర్పించాలని పోలీసు అధికారులను మహిళా కమిషన్ ఆదేశించింది. ఈ విషయంలో మహిళా కమిషన్ కఠినంగా వ్యవహరిస్తుందని స్పష్టం చేశారు. ఇదిలా ఉంటే తన వ్యాఖ్యలపై భూపతిరాజు వెంకట సత్యనారాయణరాజు క్షమాపణలు కోరారు.

RNI : APBIL/2023/86665
రాయల్ జర్నలిజం
నిజానికి రాయల్ స్వరం
ROYAL JOURNALISM

# ఐఐటీ హైదరాబాద్ శాస్త్రవేత్తల వినూత్న ఆవిష్కరణ.. క్యాన్సర్ మహమ్మారికి చెక్ పడినట్లే..!

హైదరాబాద్ ఐఐటీ మరియు సీఎస్ఐఆర్-ఐఐసీటీ శాస్త్రవేత్తలు క్యాన్సర్ చికిత్సలో విప్లవాత్మక మార్పును తీసుకొచ్చారు. శస్త్రచికిత్స లేదా బాధాకరమైన కెమోథెరపీ అవసరం లేకుండా.. కేవలం కాంతి సహాయంతో క్యాన్సర్ కణాలను నాశనం చేసే 'ఫొటోథర్మల్ థెరపీ'ని వీరు అభివృద్ధి చేశారు. ఈ విధానంలో బంగారు పూత పూసిన నానో కణాలను శరీరంలోకి పంపి.. ప్రత్యేక కాంతిని ప్రసరింపజేస్తారు. ఆ కాంతి వల్ల నానో కణాలు వేడెక్కి, కేవలం క్యాన్సర్ కణాలను మాత్రమే కరిగించి వేస్తాయి. దీనివల్ల సాధారణ కణాలకు ఎలాంటి హాని కలగదు.క్యాన్సర్ వ్యాధికి చికిత్స అందించే క్రమంలో రోగులు పడే శారీరక వేదనను తగ్గించే దిశగా హైదరాబాద్ శాస్త్రవేత్తలు ఒక గొప్ప విజయాన్ని సాధించారు. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మరియు సిఎస్ఐఆర్-ఐఐసిటి (ఆూఎఖీ-ఎఎఱ) పరిశోధకులు సంయుక్తంగా చర్మ క్యాన్సర్ నివారణకు అత్యంత సులభమైన, సమర్థవంతమైన మార్గాన్ని కనుగొన్నారు. శరీరంలోని ఆరోగ్యకరమైన కణాలకు ఎటువంటి హాని కలగకుండా, కేవలం క్యాన్సర్ కణాలను మాత్రమే లక్ష్యంగా చేసుకుని నాశనం చేయడం ఈ సరికొత్త విధానం ప్రత్యేకత.సాధారణంగా క్యాన్సర్ చికిత్సలో వాడే కెమోథెరపీ వల్ల జుట్టు రాలడం, నీరసం వంటి అనేక దుష్ప్రభావాలు ఉంటాయి. కానీ శాస్త్రవేత్తలు అభివృద్ధి చేసిన ఈ నూతన పద్ధతిలో 'బంగారు పూత పూసిన కాల్షియం పెరాక్సైడ్ నానో కణాలను' ఉపయోగిస్తారు.ఈ నానో కణాలను శరీరంలోకి పంపినప్పుడు, అవి నేరుగా చర్మ క్యాన్సర్ (మెలనోమా) కణాల వద్దకు వెళ్లి అతుక్కుంటాయి. వైద్యులు ప్రత్యేకమైన కాంతిని క్యాన్సర్ సోకిన భాగంపై ప్రసరింపజేస్తారు. దీనిని ఫొటోథర్మల్ థెరపీ అంటారు. బంగారు పూత ఉన్న ఈ కణాలు కాంతిని గ్రహించి అధిక ఉష్ణాన్ని విడుదల చేస్తాయి. ఆ వేడికి క్యాన్సర్ కణాలు కరిగిపోతాయి. అదే సమయంలో ఈ కణాల నుండి ఆక్సిజన్ విడుదలయ్యి, లోపల ఆక్సిడేషన్ ప్రక్రియ ద్వారా క్యాన్సర్ కణతిని పూర్తిగా నిర్వీర్యం చేస్తుంది.ఈ చికిత్స వల్ల సాధారణ కణాలకు ప్రమాదం ఉండదు కాబట్టి రోగి త్వరగా కోలుకునే అవకాశం ఉంటుంది. క్యాన్సర్ బాధితుల్లో రోగనిరోధక శక్తి తక్కువగా ఉండటం వల్ల తరచుగా ఫంగల్ ఇన్ఫెక్షన్లు వస్తుంటాయి. ఈ నానో కణాలు అటువంటి ఇన్ఫెక్షన్లను కూడా అడ్డుకుంటాయని శాస్త్రవేత్తలు గుర్తించారు. ఎలుకలపై చేసిన ప్రయోగాల్లో క్యాన్సర్ కణితులు గణనీయంగా తగ్గిపోవడమే కాకుండా.. వ్యాధి ఇతర భాగాలకు వ్యాపించకుండా ఆగిందని తేలింది.ఐఐటీ హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ అరవింద్ కుమార్ నేతృత్వంలో జరిగిన ఈ పరిశోధన వివరాలు అంతర్జాతీయ స్థాయి సైన్స్ జర్నల్స్‌లో ప్రచురితమయ్యాయి. శస్త్రచికిత్స అవసరం లేకుండానే.. కేవలం కాంతి మరియు నానో కణాల సహాయంతో క్యాన్సర్‌ను జయించే ఈ విధానం వైద్య రంగంలో ఒక విప్లవాత్మక మలుపుగా నిలవనుంది. భవిష్యత్తులో మానవులపై క్లినికల్ ట్రయల్స్ విజయవంతమైతే.. క్యాన్సర్ చికిత్స ఖర్చు మరియు భయం చాలా వరకు తగ్గుతాయి.

# తెలంగాణ విద్యార్థులకు తీపి కబురు..

**చదువుకుంటూనే సంపాదన.. డిగ్రీ, పీజీ సిలబస్‌లో భారీ మార్పులు...**



హైదరాబాద్: తెలంగాణలో డిగ్రీ, పీజీ చదివే విద్యార్థులు చదువుకుంటూనే ఉపాధి పొందేలా ఉన్నత విద్యామండలి కీలక నిర్ణయం తీసుకుంది. పరిశ్రమల అవసరాలకు తగ్గట్టుగా సిలబస్‌ను ప్రక్షాళన చేస్తూ.. ఐఐటీ, డీఆర్డీఓ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థల నిపుణుల సలహాలతో కొత్త పాఠ్యప్రణాళికను రూపొందించనున్నారు. కేవలం అకడమిక్ అంశాలకే పరిమితం కాకుండా.. వృత్తి నైపుణ్యాలను పెంచే కోర్సులను అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలకు విస్తరించాలని టీజీసీహెచ్ఈ నిర్ణయించింది. అలాగే యూనివర్సిటీల్లోని ఆధునిక ల్యాబ్‌లు, వనరులను పాలిటెక్నిక్ విద్యార్థులు కూడా వాడుకునేలా వెసులుబాటు కల్పించనున్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థులు చదువు పూర్తికాకముందే ఉపాధి పొందేలా విద్యా వ్యవస్థలో కీలక మార్పులు చోటుచేసుకోనున్నాయి. డిగ్రీ, పీజీ కోర్సులను పూర్తి చేసే లోపే విద్యార్థులు ఏదో ఒక రంగంలో స్థిరపడేలా కొత్త పాఠ్య ప్రణాళికను రూపొందించాలని రాష్ట్ర ఉన్నత విద్యామండలి నిర్ణయించింది. కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా.. ప్రస్తుత పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా సిలబస్‌ను ప్రక్షాళన చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఇలా చదువుతూ సంపాదించే కోర్సులకు పెద్దపీట వేయనున్నారు.టీజీసీహెచ్ఈ చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి నేతృత్వంలో జరిగిన కార్యనిర్వాహక కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. విద్యార్థులు చదువుతున్న సమయంలోనే ఉపాధి పొందే విధంగా లేదంటే.. పట్టా చేతపట్టుకుని బయటకు రాగానే ఉద్యోగం పొందేలా నైపుణ్య ఆధారిత కోర్సులకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు.ఐఐటీ, సీసీఎంబీ, డీఆర్డీఓ, సెంట్రల్ యూనివర్సిటీలకు చెందిన సీనియర్ ప్రొఫెసర్ల పర్యవేక్షణలో కొత్త సిలబస్ సిద్ధం కానుంది. పరిశ్రమలకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని పాఠ్యాంశాల్లో చేర్చడం ద్వారా విద్యార్థులకు క్షేత్రస్థాయి అనుభవం లభిస్తుంది. యూనివర్సిటీల్లో అందుబాటులో ఉన్న అత్యాధునిక ల్యాబ్‌లు, లైబ్రరీలను పాలిటెక్నిక్ విద్యార్థులు కూడా ఉపయోగించుకునేలా వెసులుబాటు కల్పించనున్నారు .ప్రస్తుతం కొన్ని పరిమిత కళాశాలల్లో మాత్రమే అమలులో ఉన్న ఉపాధి ఆధారిత కోర్సులను, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలకు విస్తరించాలని ప్రభుత్వం భావిస్తోంది. వనరుల వినియోగంలో పరస్పర సహకారం ఉండటం వల్ల కింది స్థాయి విద్యా సంస్థల్లో చదివే విద్యార్థులకు కూడా ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్య అందుతుంది. దీనితో పాటు రాబోయే ప్రవేశ పరీక్షలను (ఎటువంటి సాంకేతిక లోపాలు లేకుండా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.విద్యాశాఖ కార్యదర్శి యోగితా రానా ఈ సమావేశంలో పాల్గొని.. యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీ, ఈసీల ఏర్పాటుపై చర్చించారు. ఈ సంస్కరణలు అమలులోకి వస్తే.. తెలంగాణ ఉన్నత విద్యారంగంలో ఒక సరికొత్త అధ్యాయం మొదలవుతుందని విద్యావేత్తలు భావిస్తున్నారు.

# హైదరాబాద్‌లోని ఆ ఏరియాల్లో బస్ స్టేషన్ల మార్పు..

హైదరాబాద్: హైదరాబాద్ నగరంలో ప్రయాణ సౌకర్యాలను మెరుగుపరిచేందుకు మెట్రో, ఎంఎంటీఎస్ మరియు ఆర్టీసీ బస్సులను అనుసంధానిస్తూ ప్రభుత్వం సమగ్ర రవాణా ప్రణాళికను సిద్ధం చేసింది. ప్రయాణికులు ఇంటి నుంచి గమ్యస్థానానికి సులభంగా చేరుకునేలా (మొదటి-చివరి మైలు కనెక్టివిటీ) 51 ఎంఎంటీఎస్ స్టేషన్ల వద్ద రహదారులను విస్తరించాలని జీహెచ్ఎంసీని ఆదేశించింది. రద్దీకి అనుగుణంగా బస్సు మార్గాలను పునర్వ్యవస్థీకరించడంతో పాటు.. స్టేషన్ల నుంచి కాలనీలకు ప్రైవేట్ ఫీడర్ సర్వీసులను ప్రవేశపెట్టనున్నారు. ముఖ్యంగా.. మెట్రో, రైలు మరియు బస్సు మూడింటికీ వర్తించేలా ఒకే టికెటింగ్ వ్యవస్థను (కామన్ టికెటింగ్) అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది.హైదరాబాద్ మహానగరంలో ప్రయాణీకుల కష్టాలను తీర్చేందుకు తెలంగాణ ప్రభుత్వం సరికొత్త రవాణా ప్రణాళికను సిద్ధం చేసింది. నగరంలోని ఎంఎంటీఎస్, మెట్రో రైలు మరియు ఆర్టీసీ బస్సు సర్వీసులను ఒకదానితో ఒకటి అనుసంధానం చేస్తూ సమగ్ర ప్రజా రవాణా వ్యవస్థను రూపొందించాలని నిర్ణయించింది. ప్రయాణీకులకు ఇంటి నుంచి మెట్రో లేదా రైల్వే స్టేషన్ వరకు సులభంగా చేరుకునేలా మెరుగైన రవాణా సౌకర్యాలను కల్పించడమే ఈ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశమని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ వెల్లడించారు.ప్రస్తుతం నగరంలో ఎంఎంటీఎస్ రైల్వే స్టేషన్లు ఉన్నప్పటికీ.. అక్కడి నుంచి కాలనీలకు చేరుకోవడానికి సరైన బస్సు సౌకర్యాలు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. దీనిని గమనించిన ప్రభుత్వం.. దక్షిణ మధ్య రైల్వే నుంచి రద్దీ ఎక్కువగా ఉండే స్టేషన్ల వివరాలను సేకరించింది. ఆ వివరాల ఆధారంగా ఆర్టీసీ బస్సు మార్గాలను పునర్వ్యవస్థీకరించనున్నారు. అంటే.. రైలు దిగిన వెంటనే ప్రయాణీకులు తమ గమ్యస్థానాలకు చేరుకునేలా బస్టాపులను రైల్వే స్టేషన్లకు అతి సమీపంలోకి మారుస్తారు.నగరవ్యాప్తంగా ఉన్న 51 ఎంఎంటీఎస్ స్టేషన్ల పరిసరాల్లో రహదారుల విస్తరణ చేపట్టాలని జీహెచ్ఎంసీని ప్రభుత్వం ఆదేశించింది. స్టేషన్ల వద్ద ఆటోలు, బస్సులు ఆగేందుకు వీలుగా పార్కింగ్ స్థలాలను మరియు ఫీడర్ సర్వీసుల కోసం ప్రత్యేక మార్గాలను అభివృద్ధి చేయనున్నారు. ప్రభుత్వ బస్సులే కాకుండా, జనసాంద్రత ఎక్కువగా ఉన్న కాలనీల నుంచి స్టేషన్ల వరకు ప్రైవేట్ ఫీడర్ వాహనాలను నడిపే అవకాశాలను కూడా అధికారులు పరిశీలిస్తున్నారు. దీనివల్ల ప్రయాణ సమయం తగ్గడమే కాకుండా.. సొంత వాహనాల వాడకం తగ్గి రహదారి రద్దీ కూడా తగ్గుతుంది.

# టాయిలెట్ వాటర్‌తో కరెంట్ ఉత్పత్తి.. అబ్బురపరిచిన ఆవిష్కరణలు..

హైదరాబాద్: సంగారెడ్డి జిల్లా కొల్లూరులో జరుగుతున్న దక్షిణ భారత సైన్స్ ఫెయిర్‌లో విద్యార్థుల వినూత్న ఆవిష్కరణలు ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా తమిళనాడు విద్యార్థిని ధానుశ్రీ ప్రదర్శించిన 'యూరిన్ పవర్ జనరేషన్' ప్రాజెక్టు ప్రత్యేకంగా నిలిచింది. టాయిలెట్ వాటర్ నుండి ఎలక్ట్రోడ్ల సహాయంతో కరెంట్ ఉత్పత్తి చేసే విధానాన్ని ఆమె వివరించింది. ఈ ప్రక్రియ తర్వాత మిగిలిన నీటిని శుద్ధి చేసి వ్యవసాయానికి వాడుకోవచ్చని తెలిపింది. మరోవైపు.. పాండిచ్చేరి టీచర్ వీరమణి ఖండన్ కేవలం రూ. 2 వేల లోపు ఖర్చుతో స్మార్ట్ ఫోన్ ద్వారా నడిచే అగ్రికల్చర్ డ్రోన్‌ను తయారు చేశారు.సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం మండలం కొల్లూరులో నిర్వహిస్తున్న దక్షిణ భారత విజ్ఞాన ప్రదర్శన (ూనీబీబిష్ట ఎనిటతిజీ ూఞతివనిఞవ ఈజీతితీ) అద్భుతమైన ఆవిష్కరణలకు వేదికైంది. విద్యార్థులు తమ తెలివితో సమాజంలోని క్లిష్ట సమస్యలకు సులభమైన పరిష్కారాలను చూపుతున్నారు. ఈ ప్రదర్శనలో అన్నింటికంటే ముఖ్యంగా వృథాగా పోయే టాయిలెట్ నీటి నుంచి విద్యుత్తును ఉత్పత్తి చేసే ప్రయోగం సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంది.తమిళనాడుకు చెందిన ధానుశ్రీ అనే విద్యార్థిని వృథా అయ్యే టాయిలెట్ నీటిని ఇంధనంగా మార్చే వినూత్న పద్ధతిని కనుగొంది. 'యూరిన్ పవర్ జనరేషన్ సిస్టమ్' పేరుతో ఆమె ఈ ప్రయోగాన్ని ప్రదర్శించింది. ప్రత్యేకంగా రూపొందించిన టబ్‌లలో యూరిన్‌ను సేకరించి.. అందులో కాపర్ అండ్ అల్యూమినియం ఎలక్ట్రోడ్లను అమర్చి రసాయన



చర్య జరిపించడం ద్వారా విద్యుత్తును ఉత్పత్తి చేయవచ్చని ఆమె నిరూపించింది. ఈ విధానం వల్ల కేవలం కరెంటు రావడమే కాకుండా.. ప్రక్రియ పూర్తయ్యాక మిగిలే నీటిని శుద్ధి చేసి వ్యవసాయానికి, మొక్కలకు లేదా నిర్మాణ పనులకు వాడుకోవచ్చని వివరించింది. మురుగు నీటి నిర్వహణలో ఇదొక గొప్ప ముందడుగు అని చెప్పవచ్చు.పాండిచ్చేరికి చెందిన ఉపాధ్యాయుడు వీరమణి ఖండన్ వ్యవసాయ రంగంలో విప్లవాత్మకమైన మార్పు కోసం అతి తక్కువ ధరకే డ్రోన్‌ను తయారు చేశారు. సాధారణంగా డ్రోన్ల ధర లక్షల్లో ఉంటుంది.. కానీ ఆయన కేవలం వెయ్యి నుండి రెండు వేల రూపాయల వ్యయంతోనే దీనిని రూపొందించారు. విండ్ బ్లేడ్లు, శక్తివంతమైన బ్యాటరీలను ఉపయోగించి.. స్మార్ట్‌ఫోన్ యాప్ ద్వారా ఈ డ్రోన్‌ను నియంత్రించవచ్చు. రైతులు తమ పొలంలో ఎక్కడ ఉన్నా.. నిర్దేశిత ఏరియాను సెలెక్ట్ చేస్తే చాలు.. ఆటో పైలట్ విధానంలో ఇది మందుల పిచికారీ వంటి పనులను పూర్తి చేస్తుంది.ఏపీలోని ఏలూరుకు చెందిన విద్యార్థులు బస్సు ప్రమాదాలను అరికట్టేందుకు 'స్మోక్ అండ్ హీట్ సెన్సార్'ను తయారు చేశారు. బస్సులో ఎక్కడైనా పొగ లేదా మంటలు చెలరేగితే వెంటనే అలారం మోగడమే కాకుండా ఎమర్జెన్సీ డోర్లు వాటంతట అవే తెరుచుకునేలా దీనిని రూపొందించారు.మెదక్ జిల్లాకు చెందిన అక్షయ్ అనే విద్యార్థి అంతరిక్షంలో పేరుకుపోయిన సూక్ష్మ వ్యర్థాలను ఎలక్ట్రో మాగ్నెటిక్ పద్ధతిలో సేకరించే విధానాన్ని ప్రదర్శించాడు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సహా దక్షిణాది రాష్ట్రాల నుంచి తరలివచ్చిన విద్యార్థులు దాదాపు 223 రకాల ప్రదర్శనలను ఇక్కడ ఉంచారు. విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీసేందుకు ఇటువంటి సైన్స్ ఫెయిర్లు ఎంతో దోహదపడతాయని విద్యాశాఖ అధికారులు పేర్కొంటున్నారు. ఈ నెల 23 వరకు ఈ ప్రదర్శన కొనసాగనుంది.

# మహాత్మాగాంధీ బస్‌స్టేషన్‌లో.. కార్గో, పార్సిల్ వస్తువుల వేలం.. ఆ లిస్ట్ ఇదే..

హైదరాబాద్: హైదరాబాద్‌లోని మహాత్మా గాంధీ బస్ స్టేషన్ కార్గో ద్వారా బుక్ చేసిన వస్తువులు.. గమ్యస్థానాలకు చేరిన తర్వాత కూడా ఎవరూ తీసుకెళ్లని పార్సిళ్లను బహిరంగ వేలం వేయాలని టీజీఎస్ఆర్టీసీ అధికారులు నిర్ణయించారు. ఈ వేలం ప్రక్రియ జనవరి 22న ఉదయం 10 గంటలకు ఎంజీబీఎస్ పార్సిల్ గోడౌన్ ఆవరణలో ప్రారంభం కానుంది. వేలంలో ఉంచే వస్తువుల్లో ఎలక్ట్రిక్ పరికరాలు, కంప్యూటర్ స్పేర్ పార్ట్స్, ప్లాస్టిక్ వస్తువులు, ఐరన్ సామగ్రి, ద్విచక్ర వాహన విడిభాగాలు మరియు దుస్తులు ఉన్నాయి. ఆసక్తి గలవారు నేరుగా వేలంలో పాల్గొని వస్తువులను కొనుగోలు చేయవచ్చు.హైదరాబాద్‌లోని మహాత్మా గాంధీ బస్ స్టేషన్ వేదికగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఒక కీలక ప్రకటన చేసింది. వివిధ కారణాల వల్ల కార్గో ద్వారా వివిధ ప్రాంతాల నుంచి బుక్ చేసుకొని.. గమ్యస్థానాలకు చేరిన తర్వాత కూడా వినియోగదారులు తీసుకెళ్లని వస్తువులను బహిరంగ వేలం వేయాలని అధికారులు నిర్ణయించారు. ఈ వేలం ప్రక్రియ జనవరి 22వ తేదీ, గురువారం ఉదయం 10 గంటలకు ఎంజీబీఎస్ కార్గో పార్సిల్ గోడౌన్ ప్రాంగణంలో ప్రారంభం కానుంది.టీజీఎస్ఆర్టీసీ కార్గో సర్వీసెస్(ఎఊూఖీఅ అజీతీణనీ ూవతీలతిఞవ) ద్వారా రవాణా అయ్యి.. నిర్ణీత కాలపరిమితి దాటినా ఎవరూ క్లెయిమ్ చేయని వస్తువుల జాబితా చాలా పెద్దదిగానే ఉంది. వేలంలో ప్రధానంగా ఈ వస్తువులు అందుబాటులో ఉంటాయి. కంప్యూటర్ స్పేర్ పార్ట్స్, విద్యుత్ ఉపకరణాలు, వివిధ రకాల ఎలక్ట్రిక్ పరికరాలు. వీటితో పాటు.. ద్విచక్ర వాహనాలు, కార్లకు సంబంధించిన ఐరన్ లేదా ఇతర మెటల్ స్పేర్ పార్ట్స్. ప్లాస్టిక్, రెగ్జిన్ వస్తువులు, వివిధ రకాల దుస్తులు అండ్ ప్యాక్ చేసిన సంచులు.ఈ వస్తువులన్నీ వివిధ జిల్లాల నుంచి హైదరాబాద్‌కు వచ్చినవి లేదా ఇక్కడి నుంచి పంపగా డెలివరీ కాకుండా తిరిగి వచ్చినవి. చాలా కాలంగా గోడౌన్లలో నిల్వ ఉండటం వల్ల స్థలం కొరత ఏర్పడుతుండటంతో.. నిబంధనల ప్రకారం వీటిని వేలం వేస్తున్నట్లు హైదరాబాద్ లాజిస్టిక్ మేనేజర్ బద్రి నారాయణ వెల్లడించారు.



**వేలంలో పాల్గొనే విధానం..**

ఈ బహిరంగ వేలంలో సామాన్య ప్రజలు, వ్యాపారులు ఎవరైనా పాల్గొనవచ్చు. ఆసక్తి ఉన్నవారు గురువారం ఉదయం 10 గంటలకల్లా ఎంజీబీఎస్ గోడౌన్ వద్దకు చేరుకోవాలి. వస్తువుల స్థితిగతులను పరిశీలించుకుని.. అక్కడ నిర్వహించే వేలంలో తమ ధరను పాడుకోవచ్చు. వేలం పాట నిబంధనలు, ధరల వివరాల కోసం ముందస్తుగా అధికారులను సంప్రదించే వెసులుబాటు కూడా కల్పించారు. దీని కోసం 93917 78825 లేదా 91542 98865 అనే ఫోన్ నంబర్లను అందుబాటులో ఉంచారు.తక్కువ ధరకే వివిధ రకాల వస్తువులను సొంతం చేసుకోవాలనుకునే వారికి ఇది మంచి అవకాశం. ముఖ్యంగా పాత సామాన్లు కొనేవారు లేదా విడిభాగాల వ్యాపారులకు ఇది ఎంతో లాభదాయకంగా ఉంటుంది. పార్సిల్ సర్వీసులో పారదర్శకత పెంచేందుకు... పేరుకుపోయిన సరుకును విక్రయించేందుకు ఆర్టీసీ ఈ చర్యలు తీసుకుంటోంది.:

# కరాటే కళ్యాణిపై దాడి.. చున్నీ లాగేసి బీభత్సం.. అయినా వదలకుండా పోలీసులకు అప్పగింత

హైదరాబాద్: టీటీడీ లక్కీ డ్రా పేరుతో అమాయకులను మోసం చేస్తున్న ఇద్దరు మోసగాళ్లను నటి కరాటే కళ్యాణి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. జనవరి 18న ఫిర్యాదు చేసిన ఆమె, మంగళవారం ఆదిభట్ల వద్ద వారిని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. నిందితులు కళ్యాణిపై దాడికి ప్రయత్నించినా, ఆమె ధైర్యంగా ఎదుర్కొని వారిని పోలీసులకు అప్పగించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇలాంటి మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు.టీటీడీ లక్కీ డ్రా పేరుతో ప్రచారం చేస్తూ అమాయకులను మోసం చేస్తున్న ఇద్దరు నిందితులను నటి కరాటే కళ్యాణి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. నిందితుల మీద ఆదివారం నాడు పోలీసులకు ఫిర్యాదు చేసిన కరాటే కళ్యాణి.. తాజాగా మంగళవారం నాడు వారిని ఆదిభట్ల వండర్‌లా సమీపంలో పట్టుకుని పోలీసులకు అప్పగించారు. ఆ సమయంలో నిందితులు కరాటే కళ్యాణి చున్నీ లాగేసి.. ఆమెపై దాడి చేసే ప్రయత్నం చేశారు.టీటీడీ లక్కీ డ్రా పేరుతో తప్పుడు ప్రచారం చేస్తున్న నిందితుల గురించి కరాటే కళ్యాణి దృష్టికి వచ్చింది. వెంటనే అప్రమత్తమైన ఆమె.. నిందితుల గురించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో తాజాగా మంగళవారం నాడు ఆదిభట్ల సమీపంలో నిందితులను గుర్తించిన కరాటే కళ్యాణి వారిని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని పోలీసులకు అప్పగించారు. పోలీసులు సాయంతో నిందితులను




అక్కడికక్కడే అదుపులోకి తీసుకున్నారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇద్దరు వ్యక్తులు మంగళవారం నాడు ఆదిభట్ల వండర్‌లా పరిసరాల్లో "టీటీడీ లక్కీ డ్రా" అంటూ కూపన్లు, బహుమతుల పేరుతో ప్రజలను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారు. వారు నిర్వహించే లక్కీ డ్రాకు తిరుమల తిరుపతి దేవస్థానానికి (టీటీడీ) సంబంధం ఉన్నట్లు తప్పుడు ప్రచారం చేస్తూ.. జనాల వద్ద నుంచి డబ్బులు వసూలు చేయసాగారు. అయితే అప్పటికే నిందితుల మీద కరాటే కళ్యాణి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో వారు ఆదిభట్ల వండర్‌లా వద్ద కనిపించడంతో.. ఆమె వారి వద్దకు వచ్చి ప్రశ్నించారు. అయితే నిందితులు సరైన సమాధానం చెప్పలేదు. ఈలోగా కరాటే కళ్యాణి నిందితుల గురించి పోలీసులకు సమాచారం ఇచ్చారు.కరాటే కళ్యాణి ఇచ్చిన సమాచారం మేరకు ఆదిభట్ల వద్దకు చేరుకున్న పోలీసులు.. నిందితులను అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నించారు. అయితే ఈ క్రమంలో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. తమ గురించి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో.. నిందితులు ఆగ్రహంతో కళ్యాణిపైకి దూసుకువచ్చినట్లు సమాచారం. ఆమెను భయపెట్టే ప్రయత్నం చేస్తూ చున్నీ లాగినట్లు స్థానికులు తెలిపారు. అయినప్పటికీ కరాటే కళ్యాణి ధైర్యంగా నిలబడి వారిని ఎదుర్కోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది.పోలీసులు వెంటనే జోక్యం చేసుకుని నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి లక్కీ డ్రా కూపన్లు, ప్రచార సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. టీటీడీ పేరుతో జనాలను మోసం చేస్తోన్న నిందితులపై దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. జనాలు ఇలాంటి తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని.. ఇలాంటి వారిపై పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు.కరాటే కళ్యాణి ఎంతో ధైర్యంగా టీటీడీ పేరుతో మోసం చేస్తున్న నిందితులను పట్టించారంటూ స్థానికులు, నెటిజన్లు అభినందిస్తున్నారు. మహిళ అని కూడా చూడకుండా కరాటే కళ్యాణిపై దాడికి యత్నించిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# Budget 2026: What Might Get Cheaper, What Costlier In Nirmala Sitharaman's 9th Budget?



Union Finance Minister Nirmala Sitharaman will present her ninth consecutive budget on February 1. As the Centre prepares its annual budget, every Indian household asks the same question: will I get tax relief? How will the budget reduce my daily expenses? Well, insights from financial experts suggest it w ill focus on stability and long-term growth over short-term giveaways.Don't expect a big reduction in your income tax this year. Last year's tax relief led to lower-than-expected revenue for the government. To keep its finances stable, the budget might only offer small adjustments-like minor changes in tax slabs or slight increases in rebates-instead of sweeping cuts. The message is clear: big tax savings are unlikely for now.Your monthly budget may see both relief and pressure. On one hand, products 'Made in India,' especially electronics and affordable housing, could become cheaper due to continued government support. On the other hand, petrol and diesel prices may stay high, with no strong signals of relief. There's also a chance that subsidies on items like fertilisers could be trimmed, potentially making them costlier. Luxury and imported goods might also get more expensive.The Centre is expected to invest on roads, railways, city infrastructure, water supply, healthcare, and education. While this won't lower your grocery bill tomorrow, it aims to improve public services, create jobs in construction, and enhance your quality of life in the coming years.For small business owners and job seekers, there's hope. The budget is expected to help Micro, Small & Medium Enterprises (MSMEs) with easier loans, skill training, and digital tools. This support can help small businesses grow and hire more, potentially creating new job opportunities and strengthening household incomes across the country.Although West Bengal and a few other are going for polls, the Centre might opt for a forward-looking plan rather than a populist budget. While immediate, significant tax relief for the common man seems unlikely, the government's focus on building infrastructure, boosting employment, and improving essential services is aimed at delivering long-term economic stability and a better future for all Indians. It's a budget that invests in the nation's tomorrow, hoping that a stronger economy today will lead to more prosperous households down the line.

# Solar Storm Creates Rare Northern Lights in Places They're Never Seen Auroras, First Time in 20 Years



Heads up, the Sun just threw a crazy tantrum! Scientists are saying it's the biggest solar radiation storm we've seen in like, 20 years. Usually, this activity is way above us, but this time, everyone's got a VIP seat! The Northern Lights are doing their thing in places that usually miss out. According to the Space Weather Prediction Center, the last time severe solar radiation storm levels were recorded was in October 2003.So, the Sun's been acting up lately, causing this whole situation. The space-weather folks have had their eyes on it for days. Sure, the auroras look unreal, but it's serious since the experts is watching satellites, communications, and power grids for any weirdness.Solar Storm Creates Rare Northern Lights in Places They re Never Seen Auroras First Time in 20 Years Right now, we're in a "severe S4" solar radiation storm that's almost as bad as it gets. The Space Weather Prediction Center is saying it's the worst since '03.NASA's Solar Dynamics Observatory, always watching the Sun, got pictures and video of a recent event.It was an X1.9 flare, which is one of the strongest kinds of solar flares out there. X-class flares are the most intense, and the number just tells you how strong it was. This one came from sunspot area AR4341.The Sun's got a messy magnetic field, like a rat's nest. As it spins and its equator goes faster than its poles, these fields get all twisted. These solar storms usually start when these fields get too stressed, snap, and then reconnect, firing off a ton of energy.If one of these storms comes our way, it messes with Earth's magnetic field, this is called a geomagnetic storm. This can cause radio issues and power failures, but also some great auroras. No one's getting hurt directly, though, because our magnetic field and atmosphere protect us from the worst parts of these storms.Basically, solar radiation storms happen when the Sun shoots out super-charged particles. These particles zoom through space and hit Earth's magnetic field. When this happens, the satellites and stuff up high can glitch, so the atmosphere lights up with awesome auroras. S4 storms are rare, and they only show up when the Sun is super wild.What's getting the impact? Space gadgets and high-flying stuff, like satellites, rocket launches, and polar flights, are at risk. Up north, high-frequency radio might cut out for a bit. Meanwhile, back in Anchorage, the sky was full of shimmering colors, which is quite a show.It wasn't just Anchorage, though. Photos of the aurora came from San Francisco, Chicago, Canada, and Europe.Like the NOAA guys said, this only happens when geomagnetic and solar radiation storms hit hard. A few months ago, in November, solar storms lit up skies as far as Hungary and Texas.So, why do solar storms create auroras? When charged particles from the Sun crash into gases way up in our atmosphere, they release light, like curtains of green, pink, and purple. they tend to happen near the poles. But sometimes the Sun is acting up, auroras can reach everywhere. It's one of the best shows, all because of the wild relationship between Earth and the Sun.How long will this last? Solar radiation is probably going to stay high for a few days, but it'll change as the storm does. Space weather experts are keeping an eye out and sending alerts if anything changes.

# 'Old Global Order Not Coming Back': Canada PM Mark Carney Criticises US Under Donald Trump



Canadian Prime Minister Mark Carney warns that the global economic system is breaking, not slowly changing. Speaking at the World Economic Forum in Davos, Carney says the long-standing rules-based order is no longer working. Assumptions that once guided international cooperation, trade and finance now clash with present strategic and political realities.Carney argues that institutions and agreements built over decades no longer secure predictable behaviour between states. The original model relied on shared rules and informal trust. According to Carney, those norms have eroded as national interests have hardened. He says the framework that once organised global economic ties now delivers less stability and less confidence.The Prime Minister links this shift to how major powers now treat economic policy as pressure. Carney highlights the United States under President Donald Trump without listing specific laws. Trade measures, especially tariffs, are described as regular strategic tools. Instead of following common rules, these tools now reflect power calculations and short-term bargaining.For Carney, the earlier international system rested on an uneven bargain between richer and weaker countries. Powerful states gained more, but kept a surface sense of fairness through rules and rhetoric. That arrangement lasted while growth felt broad and markets stayed calm. When the imbalance became clear, support faded and the system started to fragment.Carney says recent global shocks expose how deep interdependence can turn against connected economies. Financial crises, health emergencies, energy supply disruptions and rising geopolitical tensions show these pressures. Integrated supply chains and shared financial networks spread benefits in stable times. During conflict or stress, those same links become strategic weak points. In this environment, Carney believes economic integration itself is being redesigned as leverage. Trade flows, payment infrastructure and supply chains now carry political weight. These tools influence how governments judge trust, risk and cooperation. At the same time, Carney notes that organisations such as the World Trade Organization and the United Nations hold less sway, leaving states to manage a looser order.Looking ahead, Carney says Canada needs a strategy that mixes principle with practical choices. Domestic economic capacity should grow so Canada is less exposed to single partners. Broader trade relationships are needed to reduce reliance on any one country. With global institutions weaker, Carney suggests nations like Canada must steer carefully through a more fragmented system.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# Greenland Preparing For US Military Invasion!



It is already known that the Greenland territory had been at the radar of United States president Donald Trump who had been saying he would conquer this area for security matters.Greenland's Prime Minister Jens Frederik Nielsen has asked citizens and local authorities to be mentally and logistically prepared for a possible military invasion, while clearly stating that such a scenario remains unlikely.The statement has drawn global attention as tensions rise over Greenland's strategic importance in the Arctic. The government's message is being positioned as a precautionary move focused on emergency readiness, not as an indication of any immediate threat.The warning comes in the backdrop of renewed international debate after US President Donald Trump reiterated that Greenland is critical to American security interests.His remarks, including suggestions that all options remain on the table, have caused unease in Greenland and Denmark, which maintains sovereignty over the autonomous territory. Greenland's leadership has firmly stated that the island is not for sale and that its future must be decided by its people alone.European leaders have strongly pushed back against the rhetoric, calling it dangerous and unacceptable in a modern global order. France, the European Union, and other NATO partners have voiced support for Greenland and Denmark, while stressing respect for international law and territorial integrity. Denmark has also stepped up diplomatic engagement and defense coordination in the Arctic region.

# What Now! AP Govt Moves For 4k Cr Land In Hyderabad



It is already known that the government of Andhra Pradesh and Telangana still have certain disputes in financial matters when it comes to bifurcation methodology. In this context, something unexpected and interesting is happening now.The Andhra Pradesh government has formally approached the Telangana High Court, asserting ownership over a prime land parcel measuring 42.03 acres in Kondapur, one of Hyderabad's most valuable commercial zones.The land, whose current market value is estimated to be over ?4,000 crore, has become the latest flashpoint in the continuing asset division disputes between Andhra Pradesh and Telangana following the state bifurcation.According to the counter affidavit filed by the Andhra Pradesh government, the land was originally allotted to a government agency when the state was undivided.The affidavit argues that the acquisition was carried out using public assets and financial resources sourced from Kurnool district, well before the formation of Telangana in 2014. Based on this, Andhra Pradesh claims the property legally belongs to it, irrespective of its present geographical location.The state has further stated that the ownership and allocation of such assets are governed by provisions of the Andhra Pradesh Reorganisation Act. Officials argue that the Act clearly outlines how properties and institutions of the undivided state should be distributed, and that this land falls under Andhra Pradesh's rightful share.The case is expected to have significant financial and legal implications, given the high valuation of the asset and Kondapur's strategic importance. The Telangana High Court is now set to examine the competing claims, with the outcome likely to influence future disputes over bifurcation era assets.

# Amidst Divorce Rumours, Vance and Usha make Big Announcement!



In the recent past there have been many rumors and speculations about the marital life of United States vice president JD Vance and his Indian wife Usha Vance. But now, they have a pretty significant announcement to make and here's a look into the same.US Vice President JD Vance and Second Lady Usha Vance have announced that they are expecting their fourth child, with the baby due to arrive in July 2026. The couple shared the news with close circles, and it has since received warm reactions from political leaders and supporters across the United States.JD and Usha Vance are already parents to three children and have often spoken publicly about the importance of family in their lives. Despite the intense responsibilities that come with holding the second highest office in the country, the Vice President has repeatedly highlighted the need to stay grounded and connected to home. Usha Vance too has remained a visible and steady presence, balancing public appearances with family commitments.The announcement comes at a time when the Vance family is still settling into life in Washington. Friends of the couple describe this moment as a source of personal joy during an otherwise demanding phase of public service. Many see the news as a reminder that even at the highest levels of power, personal milestones continue to matter.As they prepare to welcome another child next year, the Vances have expressed gratitude for the support and good wishes they have received. The coming months are expected to be busy both personally and professionally for the family.

# Trump Flight Scare Ends In Safe Escape



President Donald Trump faced public concern after his official plane Air Force One suddenly turned back while flying to Davos in Switzerland. The incident happened on Tuesday when the aircraft was flying over the Atlantic Ocean. Trump was scheduled to attend and lead important meetings at the World Economic Forum.The sudden return of the plane created panic on social media. Many users began sharing messages expressing fear about the president's health and safety. Some people even assumed there was a medical emergency on board. These claims spread quickly across online platforms.Soon after the rumors began officials issued a clarification. According to Trump's Rapid Response team the plane turned back only due to a minor electrical problem. They explained that the decision was made as a safety step. There was no medical issue involving the president or anyone else on the aircraft.The team confirmed that Trump and his staff were safe. They also stated that the president would continue his journey on a different aircraft. This update helped calm public fears though some supporters continued to post prayers and messages wishing him well.No official medical statement was released by the White House. However the explanation from Trump's team strongly suggested that the president was in good health. The quick plan to fly again showed that there was no serious threat involved.Before leaving for Switzerland Trump had spoken to reporters. He said the trip would be interesting and unpredictable. He also said the United States would be well represented at the global meeting.


# Stayed Single Too Long? Get Ready For Impact



In this current generation, we are finding new ways of getting medical complications and now we have another such addition to the list and this is caused by loneliness.A recent international study has raised concerns about the mental health impact of staying single for a long period of time. According to the research, people who remain unmarried or without a long term partner for many years may face a higher risk of depression and emotional distress compared to those in stable relationships.The study explains that human beings are naturally social and emotional. Regular emotional support, companionship and a sense of belonging play an important role in mental well being. When these needs are not met over a long time, feelings of loneliness can slowly grow. This loneliness may later turn into sadness, anxiety and in some cases clinical depression.Researchers also pointed out that long term single individuals may experience higher stress levels, especially during difficult life situations such as illness, financial pressure or personal loss. Having a partner often provides emotional reassurance and practical support during such times, which can act as a protective shield for mental health.However, the study does not claim that being single is always harmful. Experts clarify that the quality of relationships matters more than marital status. A peaceful single life with strong friendships and family bonds can be mentally healthy. On the other hand, unhappy relationships can also damage mental health.The key message from the study is the importance of meaningful human connections. Whether through a partner, friends or family, emotional bonding is essential for long term mental stability and happiness.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM
RNI : APBIL/2023/86665







# అగ్నిపరీక్షలో 'గౌతీ'.. గట్టెక్కుతాడా?



టీమిండియా ప్రధాన కోచ్‌గా గౌతమ్ గంభీర్ ప్రస్థానం ప్రస్తుతం ముళ్ల బాటలా మారింది. గత కొన్ని నెలలుగా వరుస వైఫల్యాలతో అభిమానులు, విమర్శకుల నుంచి ఆయన తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో రాబోయే 6 వారాలు గంభీర్ కోచింగ్ కెరీర్‌ను శాసించబోతున్నట్లు తెలుస్తోంది.గౌతమ్ గంభీర్ తనపై ఉన్న విమర్శలను చెరిపివేసి తన కోచింగ్ సామర్థ్యాన్ని నిరూపించుకోవాలంటే వచ్చే ఒకటిన్నర నెలలో రెండు ప్రధాన లక్ష్యాలను చేరుకోవాల్సి ఉంది. కివీస్‌తో జరగనున్న 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను భారత్ కచ్చితంగా గెలవాలి. టీ20 వరల్డ్ కప్ డిఫెండింగ్ ఛాంపియన్‌గా ఉన్న భారత్, ఈ మెగా టోర్నీలో టైటిల్‌ను నిలబెట్టుకోవాలి.గత కొన్ని నెలలుగా భారత జట్టు ప్రదర్శన ఆశాజనకంగా లేదు. ముఖ్యంగా దక్షిణాఫ్రికా పర్యటనలో భాగంగా టెస్ట్ క్రికెట్‌లో భారత్ పేలవ ప్రదర్శన చేయడం గంభీర్ వ్యూహాలపై ప్రశ్నలు లేవనెత్తింది.కివీస్‌తో జరిగిన వన్డే సిరీస్‌ను 1-2తో కోల్పోవడం గంభీర్‌ను మరింత ఇరకాటంలో పడేసింది. 2027 వన్డే వరల్డ్ కప్ సన్నాహాల్లో భాగంగా వైట్ బాల్ క్రికెట్‌లో ఈ ఓటములు ఆందోళన కలిగిస్తున్నాయి.జట్టులో సీనియర్ ఆటగాళ్ల పాత్రపై గందరగోళం నెలకొంది. రోహిత్ శర్మ, శ్రేయస్ అయ్యర్ వంటి ఆటగాళ్ల ఫామ్, రవీంద్ర జడేజా పాత్ర, అక్షర్ పటేల్‌ను రిజర్వ్‌లో ఉంచడం వంటి అంశాలపై చర్చ జరుగుతోంది. అయితే కేవలం కొన్ని సిరీస్‌ల ఆధారంగా ఆటగాళ్లను అంచనా వేయడం సరికాదని విశ్లేషకులు భావిస్తున్నారు.గంభీర్‌కు అత్యంత పట్టున్న ఫార్మాట్ టీ20 కావడంతో, అభిమానులు ఇంకా ఆశతో ఉన్నారు. జట్టులోకి కీలక ఆటగాళ్ల పునరాగమనం భారత్‌కు బలాన్నిస్తోంది. జస్ప్రీత్ బుమ్రా, హార్దిక్ పాండ్యా, వరుణ్ చక్రవర్తి, అభిషేక్ శర్మ వంటి మ్యాచ్ విన్నర్లు జట్టులోకి రావడం సానుకూలాంశంగా మారింది. సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీలో తిలక్ వర్మ, సంజూ శాంసన్ వంటి అటాకింగ్ ప్లేయర్లు ఫామ్‌లో ఉండటం గంభీర్‌కు కలిసొచ్చే అంశం.చివరగా టీ20 వరల్డ్ కప్ ఫలితమే గంభీర్ విధిని నిర్ణయిస్తుంది. భారత్ గనుక ఈ టోర్నీలో విజయం సాధిస్తే, విమర్శకుల నోళ్లు మూయించడంతో పాటు ఏడాది చివరలో జరిగే టెస్ట్ సిరీస్‌లపై దృష్టి పెట్టే అవకాశం ఉంటుంది. ఒకవేళ విఫలమైతే మాత్రం, బీసీసీఐ కొత్త కోచ్ గురించి ఆలోచించక తప్పని పరిస్థితి ఏర్పడుతుంది. గంభీర్ వ్యూహాలు, ముఖ్యంగా బ్యాటింగ్ ఆర్డర్‌లో చేసే ప్రయోగాలు రాబోయే మ్యాచ్‌ల్లో ఎలా ఉంటాయనేది ఆసక్తికరంగా మారింది.

# క్రికెట్ ఫ్యాన్స్‌కు షాక్.. బంగ్లాదేశ్ ప్రపంచకప్ బహిష్కరణ దిశగా?

టీ20 వరల్డ్ కప్ 2026 ప్రారంభానికి ముందే క్రికెట్ ప్రపంచంలో పెను సంచలనం రేగుతోంది. భారత్‌లో మ్యాచ్‌లు ఆడేందుకు బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు ససేమిరా అంటుండటంతో ఆ జట్టు టోర్నీలో ఉంటుందా లేదా అనే దానిపై సందిగ్ధత నెలకొంది. ఈ వివాదంపై అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్(ఐసీసీ) నేడు(జనవరి 21) తన తుది నిర్ణయాన్ని వెలువరించే అవకాశం ఉంది. భారత్, శ్రీలంక వేదికలుగా ఫిబ్రవరి 7 నుంచి ప్రారంభం కానునన టీ20 ప్రపంచ కప్‌కు కౌంట్‌డౌన్ మొదలైంది. అయితే భద్రతా కారణాలను సాకుగా చూపిస్తూ భారత్‌లో ఆడబోమని బంగ్లాదేశ్ పట్టుబట్టడం ఇప్పుడు పెద్ద వివాదంగా మారింది.ఈ గొడవకు బీజం ఐపీఎల్ 2026 వేలంలో పడింది. కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు నుంచి బంగ్లాదేశ్ పేసర్ ముస్తాఫిజుర్ రెహమాన్‌ను తొలగించాలని బీసీసీఐ ఆదేశించడంతో వివాదం మొదలైంది. దీనికి ప్రతిచర్యగా బంగ్లాదేశ్ ప్రభుత్వం తమ దేశంలో ఐపీఎల్ ప్రసారాలను నిషేధించింది. ఆ తర్వాత వరల్డ్ కప్ మ్యాచ్‌లను భారత్ నుంచి శ్రీలంకకు మార్చాలని ఐసీసీని కోరింది.బంగ్లాదేశ్ టీ20 కెప్టెన్ లిట్టన్ దాస్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు జట్టులోని అయోమయాన్ని ప్రతిబింబిస్తున్నాయి. “మేం వరల్డ్ కప్ ఆడతామనే నమ్మకం మీకు ఉందా? నాకు కూడా తెలియదు. అసలు మేము ఏ దేశంతో ఆడతామో, ఎక్కడ ఆడతామో ఎవరికీ క్లారిటీ లేదు. దేశమంతా ఇప్పుడు అనిశ్చితిలో ఉంది.” అని అన్నాడు. దీనిని బట్టి చూస్తే బంగ్లాదేశ్ జట్టు అయోమయంలో ఉందని తెలుస్తోంది.అయితే ఇటీవల జనవరి 21 (ఈరోజు) లోపు తమ నిర్ణయాన్ని తెలపాలని ఐసీసీ బంగ్లాదేశ్‌కు గడువు విధించింది. మరోవైపు షెడ్యూల్ మార్చే ప్రసక్తే లేదని, భారత్‌లో భద్రతా ముప్పు లేదని ఐసీసీ స్పష్టం చేసింది. ఒకవేళ బంగ్లాదేశ్ తప్పుకుంటే, వారి స్థానంలో స్కాట్లాండ్ జట్టును టోర్నీలోకి తీసుకునే అవకాశం ఉంది. గ్రూప్-సీలో ఉన్న బంగ్లాదేశ్ తన తొలి మ్యాచ్‌ను ఫిబ్రవరి 7న వెస్టిండీస్‌తో కోల్‌కతాలో ఆడాల్సి ఉంది. ఒకవేళ బంగ్లాదేశ్ తన మొండిపట్టు వీడకపోతే ఐసీసీ కఠిన నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. భారీ జరిమానాతో పాటు టోర్నీ నుండి బహిష్కరణ తప్పకపోవచ్చు. నేడు వెలువడే ఐసీసీ నిర్ణయం బంగ్లాదేశ్ క్రికెట్ భవిష్యత్తును నిర్ణయించనుంది.


# 2026లో కొత్త భామలతో హాయ్!

టాలీవుడ్ కి నిరంతరం ఎంతో మంది కొత్త భామలు దిగుమతి అవుతుంటారు. వారిలో కొందరు మాత్రమే సక్సెస్ అవుతుంటారు. మిగిలిన వారు ప్రత్యామ్నాయాలు వెతుక్కుని బయటకు వెళ్లిపోతుంటారు. కానీ టాలీవుడ్ లో హిట్ అందుకున్న హీరోయిన్ మాత్రం లక్కీ గాళ్లే అవుతుంది. ఇక్కడున్నంత క్రేజ్ మరే భాషలో ఉండదు. ఇక్కడ సంపా దించినంత మరే భాషలో కూడా సంపాదించడానికి ఉండదు. టాలీవుడ్ లో ఉన్న పోటీతత్వమే అవకాశాలతో పాటు, మంచి పారితోషికం కూడా కల్పిస్తుంది. తాజాగా 2026 లో కొంత మంది భామలు టాలీవుడ్ కి హాయ్ చెప్పడానికి రెడీ అవుతున్నారు. దుల్కార్ సల్మాన్ హీరోగా నటిస్తోన్న 'ఆకాశంలో ఒక తార' చిత్రం తో తెలుగు నటి సాత్విక వీరవల్లి హీరోయిన్గా పరిచయమవుతుంది. స్వచ్ఛమైన తెలుగు అమ్మాయి లుక్ ఇప్పటికే ఆకట్టుకుంటుంది.లంగావోణీలో అమ్మడు నిజంగానే ఆకాశంలో ఒక తారలా ఉంది. గీతా ఆర్ట్స్- వైజయంతీ బ్యానర్లు నిర్మిస్తోన్న చిత్రంలో ఓ తెలుగు నటిని తీసుకున్నారంటే? ఆమె సంథిగ్ స్పెషల్ కు అవకాశం ఉంది. ఈ విషయంలో సాత్విక ఎంతో లక్కీ కూడా. ఇంత పెద్ద నిర్మాణ సంస్థలో హీరోయిన్ గా పరిచయమైతే వచ్చే గుర్తింపు ప్రత్యేకమే. విజయం సాధిస్తే కొత్త అవకాశాలు క్యూ కడతాయి.ఈ సినిమా తర్వాత సాత్వికకు టాలీవుడ్ లో మంచి భవిష్యత్ ఉంటుందని పలువురు భావిస్తున్నారు.అలాగే ప్రభాస్ హీరోగా నటిస్తోన్న 'ఫౌజీ' సినిమాతో పాకిస్తాన్ మూలాలున్న ఇమ్మాన్వీ ఇస్మైల్ హీరోయిన్ గా లాంచ్ అవుతోన్న సంగతి తెలిసిందే. ఈ సినిమా ఆగస్టులో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే అమ్మడు డాన్సింగ్ ట్యాలెంట్ తో యువతను ఆకట్టుకుంది. హను రాఘవపూడి హీరోయిన్ గా తీసుకున్నాడంటే? ఆమె ప్రతి భావంతురాలు అయ్యే ఉంటుందని అందరి అంచనా. పాన్ ఇండియాలో రిలీజ్ అవుతున్న ఈ సినిమా సక్సెస్ అయితే ఇమ్మాన్వీకి టాలీవుడ్ లో మంచి భవిష్యత్ ఉంటుంది.ఇక్కడ నుంచి నేరుగా బాలీవుడ్ కి ప్రమోట్ అవ్వొచ్చు. అలాగే గుణశేఖర్ స్వీయా దర్శకత్వంలో నిర్మిస్తోన్న 'యూఫోరియా' సినిమాతో సారా అర్జున్ తెలుగులోకి ఎంట్రీ ఇస్తుంది. 'ధురంధర్' విజయంతో అమ్మడి పేరు పాన్ ఇండియాలో ఇప్పటికే సంచలనంగా మారింది. ఆ సినిమా క్రేజ్ యూఫోరియాకు కలిసొస్తుంది. దీంతో 'యూఫోరియా' టీమ్ సారా అర్జున్ ని ప్రత్యేకంగా ట్రీట్ చేస్తోంది. ఆమె క్రేజ్ ను ఎన్ క్యాష్ చేసుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికే సారాకి టాలీవుడ్ లో అవకాశాలు క్యూ కడుతున్నాయనే ప్రచారం జోరుగా జరుగుతోంది. 'ది రాజాసాబ్' సినిమాతో మాళవిక మోహనన్ ఇదే ఏడాది లాంచ్ అయిన సంగతి తెలిసిందే. భారీ అంచనాల మధ్య రిలీజ్ అయిన ఈ సినిమా వాటిని అందుకోవడంలో విఫలమైంది. మరి ఈ లాంచింగ్ మాళవికకు ఎలాంటి అవకాశాలు తెచ్చి పెడుతుందో చూడాలి.



# సౌత్ పై శోభిత ఫోకస్.. టార్గెట్ ను అందుకుంటుందా?

నటి శోభితా ధూళిపాళ్ల గురించి అందరికీ తెలిసిందే. తెలుగమ్మాయే అయినా నేషనల్ వైడ్ గా గుర్తింపు తెచ్చుకున్న అమ్మడు.. హిందీ సినిమాలు, వెబ్ సిరీసుల్లో విభిన్నమైన పాత్రలు పోషిస్తూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. ఇటీవల అక్కినేని యంగ్ హీరో నాగ చైతన్యను వివాహం చేసుకున్న తర్వాత కొద్ది కాలం గ్యాప్ తీసుకున్న ఆమె, ఇప్పుడు మళ్లీ సినిమాలతో బిజీ అవుతున్నారు. ఇప్పుడు తన కెరీర్ ను తెలుగు, తమిళ సినిమాల వైపు మళ్లిస్తున్నట్టు తెలుస్తోంది.మోడలింగ్ తో కెరీర్ మొదలుపెట్టిన శోభిత, ఆ తర్వాత హిందీ సినిమాలు, వెబ్ సిరీసులల్లో అవకాశాలు అందుకున్నారు. ముఖ్యంగా మేడ్ ఇన్ హెవెన్ సిరీస్ ఆమె కెరీర్ కు మంచి బ్రేక్ ఇచ్చింది. ఆ సిరీస్ లో చేసిన పాత్రతో యూత్ లో ప్రత్యేక గుర్తింపు వచ్చింది. తర్వాత ది నైట్ మేనేజర్ లో నటించి మరోసారి మెప్పించారు. ఇప్పటివరకు ఎక్కువగా హిందీ ఇండస్ట్రీకి పరిమితమైన శోభిత, ఇప్పుడు దక్షిణాది సినిమాలపై దృష్టి పెట్టడం విశేషం.మరికొద్ది రోజుల్లో తెలుగులో చీకట్లో అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. అమెజాన్ ప్రైమ్ లో స్ట్రీమింగ్ అవ్వనున్న ఆ సినిమా థ్రిల్లర్ జోనర్ లో రూపొందుతోంది. అందులో శోభిత ఓ విభిన్నమైన పాత్రలో కనిపించనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ప్రమోషనల్ కంటెంట్ మంచి రెస్పాన్స్ అందుకుంది. ఆ సినిమాతో తెలుగులో మంచి ఫేమ్ రావాలని ఆమె ఆశిస్తున్నట్టు సినీ వర్గాలు చెబుతున్నాయి.అదే సమయంలో తమిళంలో కూడా ఆమెకు మంచి అవకాశం దక్కింది. ప్రముఖ దర్శకుడు పా రంజిత్ తెరకెక్కిస్తున్న ఓ కొత్త సినిమాలో శోభిత నటిస్తున్నట్టు సమాచారం. ఆ సినిమా కాస్త రఫ్ అండ్ రియలిస్టిక్ స్టైల్ లో తెరకెక్కుతుందట. పా రంజిత్ సినిమాలు సాధారణంగా బలమైన కథలు, సహజమైన పాత్రలతో ఉంటాయి. అలాంటి దర్శకుడి సినిమాలో అవకాశం రావడం శోభిత కెరీర్ కు మంచి టర్నింగ్ పాయింట్!హిందీలో మంచి పేరు తెచ్చుకున్న తర్వాత, ఇప్పుడు తెలుగు, తమిళ మార్కెట్ లో కూడా తన స్థానం ఏర్పరచుకోవాలన్నది శోభిత టార్గెట్ గా కనిపిస్తోంది. కేవలం గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా, కథకు ప్రాధాన్యం ఉన్న పాత్రలనే ఆమె ఎంపిక చేసుకుంటున్నారని సమాచారం. ఓటీటీతో పాటు థియేటర్ సినిమాలను కూడా చేస్తూ ముందుకు సాగాలని ఆమె భావిస్తున్నట్లు తెలుస్తోంది.ప్రస్తుతం దక్షిణాది సినిమాల్లో కంటెంట్ కు వాల్యూ పెరిగింది. కొత్త కథలు, విభిన్న పాత్రలకు మంచి ఆదరణ లభిస్తోంది. దీంతో ఇప్పుడు తన కెరీర్ ను స్ట్రాంగ్ గా మార్చుకోవాలని శోభిత ట్రై చేస్తున్నట్లు సమాచారం. తెలుగు, తమిళంలో మంచి గుర్తింపు వస్తే.. ఆమెకు పాన్ ఇండియా స్థాయిలో మరిన్ని అవకాశాలు రావచ్చని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. రాబోయే రోజుల్లో శోభితా ధూళిపాళ్ల సౌత్ ప్రాజెక్టులతో ఎంత వరకు మెప్పిస్తారో వేచి చూడాలి.



# రాజాసాబ్ దెబ్బ.. పీపుల్ మీడియాను ఆదుకునే ఆ 'స్పిరిట్' ఏది?

టాలీవుడ్‌లో ఇప్పుడు పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పరిస్థితిపై ఆసక్తికరమైన చర్చ సాగుతోంది. ప్రభాస్ వంటి గ్లోబల్ స్టార్‌తో సంక్రాంతికి వచ్చిన 'ది రాజాసాబ్' బాక్సాఫీస్ వద్ద ఆశించిన మ్యాజిక్ చేయలేకపోయింది. ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం, ఈ సినిమా వల్ల నిర్మాతలకు దాదాపు 50 శాతం మేర నష్టాలు వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. భారీ బడ్జెట్‌తో




సొంతంగా రిలీజ్ చేసుకోవడం వల్ల ఈ భారం ప్రొడక్షన్ హౌస్‌పై గట్టిగానే పడింది.అయితే, ఈ నష్టాల నుండి బయటపడటానికి సదరు నిర్మాణ సంస్థ దగ్గర ఒక మాస్టర్ ప్లాన్ సిద్ధంగా ఉంది. ప్రభాస్ సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో రాబోతున్న మోస్ట్ అవేటెడ్ మూవీ 'స్పిరిట్' నైజాం డిస్ట్రిబ్యూషన్ హక్కులు ఇప్పుడు వీరి చేతిలో ఉన్నాయి. ఈ సినిమాపై ఉన్న క్రేజ్, సందీప్ వంగా మార్కెట్ చూస్తుంటే, ఒక్క నైజాం ఏరియా నుండే భారీ లాభాలు వచ్చే ఛాన్స్ ఉంది. ఆ ప్రాఫిట్స్ రాజాసాబ్ వల్ల వచ్చిన నష్టాలను కొంతవరకు కవర్ చేస్తాయని భావిస్తున్నారు.కేవలం ప్రభాస్ సినిమానే కాకుండా, వీరి లైనప్‌లో మరికొన్ని క్రేజీ ప్రాజెక్టులు కూడా ఉన్నాయి. తేజ సజ్జ హీరోగా వస్తున్న 'మిరాయ్ 2' ను కూడా పట్టాలెక్కించడానికి గ్రౌండ్ ప్రిపేర్ చేస్తున్నారు. సోషియో ఫాంటసీ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఇలాంటి రూటెడ్ కథలకు ఇప్పుడు మంచి డిమాండ్ ఉంది. ఈ ప్రాజెక్ట్ గనుక క్లిక్ అయితే పీపుల్ మీడియాకు అది పెద్ద ప్లస్ అవుతుంది.మరో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, ఈ ప్రొడక్షన్ హౌస్ పవన్ కళ్యాణ్ క్రియేటివ్ వర్క్స్‌తో భాగస్వామిగా మారబోతున్నట్లు తెలుస్తోంది. పవర్ స్టార్ సినిమా అంటే ఉండే క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఆయనతో కలిసి ప్రాజెక్టులు చేయడం వల్ల మార్కెట్‌లో వీరి బ్రాండ్ వాల్యూ పెరగడమే కాకుండా, కమర్షియల్‌గా కూడా మంచి సేఫ్ జోన్‌లోకి వెళ్లే అవకాశం ఉంటుంది. పొలిటికల్ అండ్ సినిమాటిక్ క్రేజ్ ఉన్న పవన్‌తో పార్ట్‌నర్‌షిప్ అంటే అది ఒక పెద్ద రిలీఫ్ అని చెప్పవచ్చు.ఇవే కాకుండా మరికొన్ని మీడియం బడ్జెట్ సినిమాలు, యంగ్ హీరోలతో ప్రాజెక్టులు కూడా పైప్‌లైన్‌లో ఉన్నాయి. మారుతి లాంటి దర్శకులతో మళ్ళీ సేఫ్ బడ్జెట్ సినిమాలు చేయడం వల్ల కూడా కొంత రికవరీకి ఛాన్స్ ఉంటుంది. ఇండస్ట్రీలో ఒక భారీ ఫ్లాప్ తర్వాత పుంజుకోవాలంటే ఇలాంటి మల్టిపుల్ ఆప్షన్స్ ఉండటం చాలా ముఖ్యం. పీపుల్ మీడియా వారు ఆ విషయంలో చాలా క్లారిటీగా ఉన్నట్లు కనిపిస్తోంది.ఏదేమైనా 'ది రాజాసాబ్' ఫలితం కొంత నిరాశ కలిగించినా, చేతిలో ఉన్న 'స్పిరిట్' హక్కులు ఇతర క్రేజీ ప్రాజెక్టులు వీరిని మళ్ళీ సక్సెస్ ట్రాక్ లోకి తీసుకొచ్చేలా ఒక నమ్మకం కనిపిస్తోంది. ఒకటి రెండు సినిమాలు అటు ఇటు అయినా, ప్రభాస్, పవన్ కళ్యాణ్ లాంటి స్టార్ల అండ ఉండటం ఈ బ్యానర్‌కు బూస్ట్ లాంటిది. మరి రాబోయే రెండేళ్లలో ఈ ప్రొడక్షన్ హౌస్ తన నష్టాలను ఎంతవరకు అధిగమించి మళ్ళీ నంబర్ వన్ రేసులోకి వస్తుందో చూడాలి.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM